## గణనాథుని సేవలో రాష్ట్ర శిశుసంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సూర్యకుమారి కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపం లో వేదపండితులచే అశ్వరచన చేసిన తరువాత ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి చేతుల మీదగా చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు పాల్గొన్నారు.




18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం | 31 జనవరి 2025 | పేజీలు 11


## అభివృద్ధి పనులు
## ఫిబ్రవరి నెలాఖరికి పూర్తి చేయాలి

**కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జిల్లా అభివృద్ధికి కేటాయిం చిన పనులను పురోగతి ఉండాలని, ఎలాంటి అలసత్వం వహించరాదని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించా రు. గురువారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ నుండి పంచాయతీ రాజ్, డ్వామా అధికారులతో పల్లె పండుగలో భాగంగా మంజూరైన అభివృద్ధి పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్ర మానికి గ్రామ అభివృద్ధికి అధిక ప్రాధా న్యత ఇస్తుందని జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం కింద మంజూరు కాబడిన అభివృద్ధి పనులలో పురోగతి ఉండా లని లక్ష్యంమేరకు ఇంజనీరింగ్ పనులు, సీసీ రోడ్ల నిర్మాణం, అనిమల్ షెడ్స్ తదితర పనులను వేగవంతం చేయాలన్నారు. పల్లె పండుగ కార్యక్ర మం కింద మంజూరు కాబడిన పనులు నాణ్యతతో ఉండాలని తెలిపా రు. జిల్లాలో రూ.100 కోట్లకు సంబం ధించిన పనులు పెండింగ్‌లో ఉన్నా యని, పనులలో ఎలాంటి అలసత్వం ఉండరాదని ఫిబ్రవరినెలాఖరికి పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, పంచాయితీరాజ్ ఇంజినీరింగ్ అధికారి రామ్మోహన్, ఎంపిడిఓలు, ఏపీఓలు పాల్గొన్నారు.



## పోలీసుల కనుసన్నల్లో
# సరిహద్దులు దాటుతున్న ఖనిజం..!

**ప్రభుత్వానికి పంగనామాలు**
**పట్టని గనుల అధికారులు**



**గూడూరు, మేజర్‌న్యూస్:** ఖనిజ సంపద కళ్ల ముందే సరిహద్దులు దాటుతున్నా నియంత్రిం చాల్సిన అధికారులు మామూళ్ల మత్తుల్లో దగ్గరుండి హద్దులు దాట స్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు వస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నా యి. మంగళవారం రాత్రి గూడూరు రూరల్ పోలీసులు క్వార్ట్జ్ ఖనిజం తరలిస్తున్న లారీని పట్టుకుంటే విస్తు పోయే నిజాలు బయటకు వస్తున్నా యి. ప్రభుత్వం రాష్ట్రంలో ఏడు జిల్లాలు మినహా మిగిలిన జిల్లాల్లో నిషేదం విధించగా ముఖ్యం గా నెల్లూరు, తిరుపతి, ప్రకాశం జిల్లాల పరిధిలో ఖనిజ సంపద తవ్వకా లు, రవాణాపై నిఘా పెంచారు. ఇటీవల కొన్ని క్వార్ట్జ్ గనులకు అనుమ తులు ఇచ్చినా క్వార్ట్జ్ మినహా ఆ గనుల్లో వచ్చే మిగిలిన ఉత్పత్తులు (పట్స్‌పర్, మైకా...)కు మాత్రమే పర్మిట్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే ఆ ముసుగులో క్వార్ట్జ్ పెద్దఎత్తున అక్రమ రవాణ సాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. క్వార్ట్జ్ రవాణ అనుమతులు ఉన్న ఇతర జిల్లాల తోపాటు తెలంగాణ, పలు ఉత్తరాది రాష్ట్రాల నుంచి పర్మిట్లు కొనుగోలు చేసుకుని పెద్ద ఎత్తున అక్రమరవాణ చేస్తున్నట్లు తెల్సింది. ఇక్కడ యార్డుల్లో నిల్వ ఉన్న ఖనిజ సంపదను మైనింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించి నిషేధం విధించినా ఆ యార్డుల నుంచి ఖనిజ సంపద తరలిపోతుంటే మైనింగ్ అధి కారులు ఛోద్యం చూస్తున్నారు. మంగళవారం గూడూరు రూరల్ పోలీసుల కు పట్టుబడ్డ లారీలో ఖనిజ సంపదకు మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 28వ తేది ఖనిజంతో సాయంత్రం 5గంటలకు బయలు దేరినట్లు పర్మిట్లో నమో దు చేసినట్లు తెలుస్తోంది. ఆ లారీని గూడూరురూరల్

మిగతా 2లో

## 21న మిస్సింగ్.. 31 పెళ్లి... 30న మృతదేహం లభ్యం

**కన్నీరు మున్నీరౌతున్న కుటుంబ సభ్యులు**
**కాలేజి యాజమాన్యంపై విమర్శలు**

**గూడూరు, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేటకు చెందిన లేహానిస్సి మృతి పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తమ కుమార్తె ఇష్ట పూర్వకంగానే ఈనెల 31న వివాహం చేస్తున్నామని కుటుంబ సభ్యు లు చెబుతుండగా 21వ తేది నుంచి అదృశ్యం అయినా సరైన దిశలో గాలింపు చేయక పోవడం వెనుక పలువిమర్శలు వ్యక్తమవుతున్నా యి. ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజ్‌లో 2వ సంవత్సరం విద్యార్థిని లేహానిస్సి మరణంపై కుటంబ సభ్యులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. 20వ తేది కాలేజికి వచ్చిన విద్యార్థిని తిరిగి రాకున్నా కాలేజి యాజమాన్యం నిర్లక్ష్యం 21న సూల్లూరుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చిన తర్వాత నిర్లక్ష్యం వహించారని, గుర్తు పట్టలేని స్థితిలో 30వతేదీ నీటిలో శవమై కనిపించింది. కోటి ఆశలతో అల్లారుముద్దుగా పెంచుకుని ఉన్నత చదువులతో కుటుంబానికి అండగా ఉంటుందని భావించిన తల్లిదండ్రుల ఆశలు ఆవిరయ్యా యి. గురువారం స్థానికుల సమాచారం మేరకు గూడూరు పట్టణ సమీపంలోని పంబలేరు వాగులో ఓ యువతి మృతదేహం కలకలం రేపింది. స్థానికులు సమా చారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకు ని పోలీసులు పరిశీలించా రు. యువతి మృతదేహం గుర్తుపట్ట లేనంతగా ఉండటంతో కొద్ది రోజుల క్రితమే చనిపోయి ఉండ వచ్చని భావించారు. దీంతో ఈనెల 21న సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్‌లో విద్యార్థిని మిస్సింగ్ కేసు కూడా నమోదైన నేపథ్యంలో ఆ దిశగా పోలీసులు విచారణ చేపట్టారు. మృతురాలు గూడూరు ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజ్‌లో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న సూళ్లూరుపేట ప్రాంతానికి చెందిన లేహానిస్సిగా గుర్తించారు. ఈ క్రమంలో పోస్టు మార్టం నిమిత్తం విద్యార్థిని మృతదేహాన్ని గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మరో వైపు



మిగతా 2లో

## పోలీసు సిబ్బందికి డ్రోన్‌పై శిక్షణ

**తిరుపతి, తిరుమల, చంద్రగిరి, డి.పి.ఆర్, రేణిగుంట సబ్ డివిజన్లోని సిబ్బందికి డ్రోన్ శిక్షణ**

**డ్రోన్ కెమెరాతో మరింత సమర్థవంతంగా పోలీస్ యొక్క విధుల నిర్వహణ**

**అసాంఘిక శక్తుల అణచివేతకు కనపడని దేగ కన్నుతో విధి నిర్వహణ చేయనున్న డ్రోన్ కెమెరా**

**పోలీసింగ్ మెరుగుపరుచుకోవడానికి డ్రోన్ కెమెరా ఎంతగానో ఉపయోగపడుతుంది**

**ఆంధ్రప్రదేశ్‌లోని పోలీస్ శాఖ తన పనితీరును మెరుగుపరచుకోవడానికి అనేక ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించటం జరుగుతుంది**

**తిరుపతి ఎస్పీ వి.హర్షవర్ధన రాజు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈ డ్రోన్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, నేరటనియంత్రణ, వివిధ బందోబస్తులు, జాతర లు / ఊరేగింపుల్లో అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట, ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ముందస్తుగా చర్యలు చేపట్టవచ్చని ఎస్పీ హర్ష వర్ధన రాజు తెలిపారు. అదేవిధంగా ప్రమాదాలు జరిగినపుడు, ప్రమాద స్థలాన్ని వేగంగా చేరు కొని, పరిస్థితిని అంచనా

మిగతా 2లో



## దివ్యాంగులు అధైర్యపడవద్దు : సివిల్ జడ్జి భారతి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** దివ్యాంగులు అద్దైర్యపడవద్దని చిత్తూరు సివిల్ జడ్జి భారతి అన్నారు. గురువారం గుడిపాల మండల కేంద్రంలోనీ భవిత కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులకు ప్రత్యేకంగా అందిస్తున్న పిజియో థెరపీ సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారా లేదా అనే విషయాన్ని గురించిఅక్కడున్న ఉపాధ్యాయులను జడ్జి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు పిల్లలకి అందుతున్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులు అవి అమలయ్యే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్ కె.శిరీష, డిఈ ఐసి హేమ ప్రసాద్, పిహెచ్‌సి డాక్టర్ సంధ్య, ఐఈఆర్‌టీ టీచర్ వాణి పాల్గొన్నారు.



## అభివృద్ధిలో ఎమ్మెల్యే పులివర్తి నాని మరో ముందడుగు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోకవర్గం తొండవాడ పంచాయతీలోని ఎన్టీఆర్ నగర్‌లో 33/11కెవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే పులివర్తి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అర్చకులు స్థానిక కూటమి నాయకులు, అధికారులు అంతరం ఎన్టీఆర్ నగర్లో లబ్ధిదారులకు నిరంతర విద్యుత్‌ను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని విద్యుత్ ఉప కేంద్రంలోని ఉద్యోగస్తులు ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమమైన సేవలు అందించాలని అధికారులు కోరారు. విద్యుత్ ఉపకేంద్ర ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలను నాటారు.



## త్రైమాసిక పన్నులను 31 లోపు చెల్లించండి

### ఆర్‌టిఓ కొర్రపాటి మురళీ మోహన్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వాహన దారులు విధిగా చెల్లించాల్సిన త్రైమాసిక పన్నును జనవరి 31లోపల విధిగా చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళి మోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాహనదారులందరూ వాహన్ పోర్టల్‌లో పన్ను చెల్లించవలసి ఉంటుందని, సకాలంలో పన్ను చెల్లించని ఎడల వాహనం తనిఖీలో పట్టుబడిన పక్షంలో ఫిబ్రవరి నెలలో అంటే మొదటి నెలలో 100శాతం పెనాల్టీ విధించబడుతుందని, అలాగే మార్చి నెలలో పట్టుబడిన పక్షంలో 200శాతం పెనాల్టీ విధించబడుతుందన్నారు.



కావున వాహనదారులందరూ త్రైమాసిక పన్నులను వెంటనే చెల్లించవలసిందిగా వారు కోరారు. జిల్లాలో దాదాపుగా 14,000 వాహనాలు త్రైమాసిక పన్నులు చెల్లించకుండా ఉన్నాయనీ ముఖ్యం గా ట్రాక్టర్ ట్రైలర్స్ దాదాపుగా 7,000 వరకు ఉన్నాయని గుర్తించామని త్రైమాసిక పన్నులను చెల్లించి రవాణా శాఖకు సహకరించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఒక ప్రకటనలో కోరారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఎంఈఓకు ఫిర్యాదు

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు పట్టణ కాన్వెన్సీలో ప్రైవేటు స్కూళ్లు ఫీజులు కట్టుకున్న పిల్లలను ఎగ్జామ్ రాయనివ్వకుండా బయట నిలబెడుతున్నారు. ఫీజులు కట్టని పిల్లల వాళ్లకి టీసీలు ఇవ్వకుండా ఆపుతున్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా పాఠశాల పిల్లలు వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ సయ్యద్ ముబారక్ నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ చిత్తూరు జిల్లా టీమ్ వారు ఎంఈఓ లీలారాణికి నిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.




# పోలీసుల కనుసన్నల్లో సరిహద్దులు దాటుతున్న ఖనిజం!

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు షుమారు అదే రాత్రి 10గంటల సమయంలో పట్టుకోవడం విశేషం. దాదాపు 600 కిలోమీటర్లు ఉన్న మహబూబ్‌నగర్ నుంచి గూడూరుకు 5 గంటల సమయంలో వచ్చేసింది అంటే ఆ లారీ వేగం వెనుక అధికారుల హస్తలాఘవం కనిపిస్తుంది. పట్టుకున్నలారీని పోలీసులు, మైనింగ్ అధికారులు తనిఖీలు అనంతరం చర్యలు తీసుకోకుండా అసలు లారీనే మాయం చేయడం పలు విమర్శలకు తావిస్తోంది. పట్టుకున్న లారీని ఎటువంటి చర్యలు తీసుకోకుండా మాయం చేయడం పోలీసుల ఘనకార్యంగా తెల్సింది. గూడూరు డివిజన్ పరిధిలోని పోలీసులు అధికారులు మామూళ్ల మత్తులో అక్రమంగా ఖనిజ రవాణాకు దారులు చూపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సైదాపురం, గూడూరు మండలాల పరిధిలోని పలు యార్డుల నుంచి ఈ రవాణ సాగుతుండగా గూడూరు, చిల్లకూరు, సైదాపురం, నాయుడుపేట, దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ తదితర పోలీసు స్టేషన్ల మీదుగా రవాణ సాగుతున్నాఏ ఒక్క అధికారి ఈ లారీల వైపు కన్నెత్తి చూడరని తెల్సింది. జాతీయ రహదారిపై చిల్లకూరు పోలీసు స్టేషన్‌కు ఎదురుగా కార్యాలయం ఉన్న మైనింగ్ ఎడి తదితర అధికారులు కూడ పట్టించు కోకపోవడం విశేషం, ప్రతి రోజూ మైనింగ్ కార్యాలయం ఎదురుగా లారీలు నిలుపుకుని వారి మామూళ్లు చెల్లించి అక్కడ నుంచి బయలుదేరి వెళతాయని తెల్సింది. ప్రతి పోలీస్‌స్టేషన్‌కు రూ.10వేల నుంచి 20 వేలు మామూళ్లుగా చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. మైనింగ్ అధికారులు ఈ మొత్తం ఇంకా ఎక్కుడా ఉంటుందని తెలుస్తోంది. ఇతర రాష్ట్రాల పర్మిట్లతో ఇక్కడ ఖనిజం తరలిస్తున్నా దీంతో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు తెల్సింది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక గత వైసిపి ప్రభుత్వం హయాంలో తెల్లరాయి అక్రమ మైనింగ్, రవాణా ద్వారా వేలకోట్ల రూపాయలు దోచేసారని ఆ తప్పులు జరగకుండా ఉండేందుకు అవకతవకలు వీల్లేకుండా వుండేందుకు ప్రస్తుతం తెల్లరాయి మైనింగ్, రవాణా ఆపేసింది, తెల్లరాయి అక్రమ రవాణా జరుగ కుండా వుండేందుకు పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు విస్తృత తనిఖీలకు ఆదేశించింది. ఇదే ఆ అధికారులకు వరంగా మారి అక్రమ రవాణకు దారులు తెరిచి ఉంచినట్లు తెల్సింది. రాత్రి పట్టుకున్న లారీని ఎంతో గోప్యంగా పంపించడంపై మైనింగ్, పోలీసు అధికారుల తీరుపై ప్రజలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో అధికారులు తా అంటే తందాన అని పెద్ద అక్రమాలకు పాల్పడి వ్యవస్థ ఎటు పోతే తమకేంది మామూళ్లు వస్తున్నాయి చాలు అని పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. ప్రస్తుతం కూడ అధికారులు ఇదే తీరున అక్రమార్కులకు వంత పాడతూ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకు వస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే ఈ డివిజన్‌లో పది సంవత్సరాలుగా మెమోలపై పాతుకు పోయిన జిడిలు( సిబ్బంది) వచ్చిన కొత్త అధికారులకు అక్రమ వనరులు రాబడి చూపుతూ తమ పబ్బం గడుపుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తిరుపతి జిల్లా పోలీసు, మైనింగ్ ఉన్నతాధికారులు ఇటువంటి విషయాలపై అరా తీయాలని ఖనిజ సంపద కొల్లగొడతున్న వారికి వంత పాడుతు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## 21న మిస్సింగ్.. 31 పెళ్లి... 30న మృతదేహం లభ్యం

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థిని మృతిపై హత్యా లేక ఆత్మహత్య అంటూ ఆమె కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కళాశాలకు అని చెప్పి వెళ్లిన విద్యార్థిని నేడు గూడూరు పంబలేరు వాగులో శవమై తేలడంతో మృతురాలి కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. విద్యార్థిని మృతి పట్ల ఇప్పటివరకూ ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం స్పందించకపోవడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. పలు వివాదాలకు కేరాఫ్‌గా మారుతున్న ఆది శంకర కళాశాలయాజమాన్యం తీరుపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. శవ పంచనామ అనంతరం మృత దేహాన్ని కుటుంబ సభ్యలకు అప్పగించారు. గూడూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## పోలీసు సిబ్బందికి డ్రోన్స్‌పై శిక్షణ

(మొదటిపేజీ తరువాయి)

వేయవచ్చు, వరదలు, భూకంపాలు వంటి విపత్తు సమయంలో డ్రోన్‌లను ఉపయోగించి మిస్సింగ్ అయిన వ్యక్తులను వెతకడం, సహాయక చర్యలను నిర్వహించడం వంటి పనులు, తీర ప్రాంత గస్తీకి, హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, ఈవ్‌టీజింగ్ సర్వేలన్స్, మాదకద్రవ్యాలు విక్రయించడం, సేవించడం, నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, బహిరంగ/పబ్లిక్ ప్రదేశాల్లో మద్యపానం వంటి చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాల ద్వారా పగలు, రాత్రుళ్ళు నిఘా నిర్వహించి వాటిని నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ వినోద్‌కుమార్, డ్రోన్ ట్రైనర్స్, సబ్ డివిజనల్ సిబ్బంది.





# భద్రత వారోత్సవాల్లో భాగంగా వాహనాల ర్యాలీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** అతివేగం ప్రాణాలకు ముప్పని వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని గూడూరు రవాణా శాఖ అధికారి కిషోర్ కోరారు జాతీయ రహదారి భద్రత మాసో ఉత్సవాల్లో భాగంగా విద్యార్థినిలతో హెల్మెట్లు ధరించి రవాణా శాఖ అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారి భద్రత మాసో ఉత్సవాల్లో భాగంగా గూడూరు రవాణాశాఖ అధికారులు విద్యార్థినిలతో హెల్మెట్లు ధరించి వాహనాలు నడుపుతూ అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీని ఆర్టీవో కిషోర్ డీఎస్పీ గీత జెండా ఊపి ప్రారంభించారు పట్టణంలో ర్యాలీ కొనసాగింది.

ఆర్టీవో కిషోర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల అనేకమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని జాగ్రత్తలు పాటించడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సెల్ఫోన్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు డీఎస్పీ గీతా మాట్లాడుతూ మహిళలు కూడా ఎక్కువ సంఖ్యలో ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారని అధిక వేగం వద్దని జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవాలని కోరారు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జాకీర్, సునీల్, ప్రభాకర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు : ఎంపీడీఓ

**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వము బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో మంజూరు చేసుకోవాలని ఎంపీడీవో అన్నపూర్ణారావు తెలిపారు. గురువారం ఎంపీడీవో అన్న పూర్ణ రావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను విడుదల చేసిందని అర్హులైన ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ యూని ట్లకు సంబంధించి ఆన్లైన్లో సబ్సిడీ యూనిట్లకు సంబం ధించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, కమ్మ, క్షత్రియ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ కార్పొరేషన్‌లో అర్హులైన ప్రతిఒక్కరు ఆయాసచివాలయాలలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.



## ఎరువుల దుకాణాల తనిఖీ

**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని చెన్నూరు గ్రామంలో ఉన్నటువంటి ఎరువు



లు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ గూడూరు వ్యవసాయశాఖ అధికారి రమేష్ గురువారం తనిఖీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ యం.ఆర్.పి ధరల కన్నా అధికంగా ఎవరైనా ఎరువులు కానీ పురుగుమందులను కానీ అమ్మినట్లయితే వారిపై శాఖ పరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. అలాగే ఎరువులు, పురుగు మందులు కొన్న ప్రతి రైతుకు విధిగా బిల్లును ఇవ్వాలని సూచించారు.

## డీఎంహెచ్‌ఓను కలిసిన సెంట్రల్ లెప్రసీ బృందం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్‌ని సెంట్రల్ లెప్రసీ డివిజన్ కేంద్ర బృందం కలిసి జిల్లాలో కుష్ఠువ్యాధి పరిస్థితి పై గురువారం వివరాలు అడిగి తెలుసు కున్నారు. జిల్లాలో కుష్ఠువ్యాధిగ్రస్తుల నమో దు, చికిత్సల వివరాలు, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం అర్బన్ లెప్రసీ యూనిట్‌ను, వార్డును నోడల్ అధికారి డాక్టర్ రంగనాథ్, కన్సల్టెంట్ డాక్టర్ అక్షిత్ పురోహిత్, డాక్టర్ శ్రీనివాస రెడ్డితో కలిసి సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.



## ఆలయ మహోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు, గంగవరం మండలంలోని ఆలయాల్లో జరుగుతున్న



మహోత్సవ కార్యక్రమాలకు విచ్చే యాలని ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని ఆహ్వానించారు. పలమనేరు వాసవి వైభవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30 నుంచి 4వ తేదీ వరకు జరుగు తున్న వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన ఆత్మార్పణ మహోత్సవానికి ఆయన్ను ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు ఆర్వీ బాలాజీ, సత్య ప్రకాష్, సీతా రామయ్య, రాజప్ప శెట్టి, నరేంద్ర, కార్తీ, శ్యాము, బాలాజీ, శ్రీకాంత్, కృష్ణమూర్తి, నాగరాజు ఉన్నారు. అదేవిధం గా గంగవరం మండలంలోని షిరిడి సాయి బాబా ఆలయంలో వచ్చే నెల 2,3 తేదీలలో జరగ నున్న ఆలయ 26వ వార్షికోత్సవ వేడుకలకు విచ్చేయాలని ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు, అర్చకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కుష్టు నిర్మూలన దినోత్సవం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** జాతీయ లెప్రసీ దినోత్సవ సందర్భంగా గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య వైద్యాధికారి సంధ్య, వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ సంధ్య మాట్లాడుతూ ముఖ్యంగా ఈరోజు మహాత్మాగాంధీ శ్రద్ధాంజలి రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించా రు. కుష్టి వ్యాధి ఒక బ్యాక్టీరియా ద్వారా వస్తుందని స్పర్శలేని మచ్చ మనిషి యొక్క మొహం మీద చెవలమీద, మెడ, బాగం నందు వచ్చును దీన్ని కుష్టు రోగంగా నిర్ధారించవచ్చును డాక్టర్ సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది విజయ, సెల్వి, అనురాధ, అనూష, వెంకటేష్, సిబ్బందులు పాల్గొన్నారు.



## మహాత్మునికి నివాళులు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** గాంధీవర్ధంతి సందర్భంగా బోడిపాటి వారిపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి విద్యావేత్త డాక్టర్ రఘునాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం తన జీవితాంతం కట్టుబడ్డారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమాన్ని మహనీయుడు నడిపి స్వాతంత్రాన్ని సాధించి బానిస విముక్తిని కల్పించి భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ్డారు. మహాత్ముని సేవలు అజరా మరం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.రవి శేఖర్, సీనియర్స్ సిటిజన్ రాజన్న, విద్యార్థులు పాల్గొన్నారు.



# గంటావూరు అక్రమాల నిగ్గు తేలాలి

**ఫోర్జరీ పట్టాలను వెలికి తీయండి**

**అనర్హులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలి**

**రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే అమర్**



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరులోని గంటావురు ఇందిరమ్మ కాలనీలో అక్రమా లను వెంటనే నిగ్గు తేల్చాలని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి అధికారులను ఆదే శించారు. గంటాఊరు కాలనీలో అక్రమాలు జరుగుతున్నాయంటూ వార్తా కథనాలు ప్రచు రితం కావడంపై ఆయన స్పందించారు. దీంతో గురువారం ఆయన తన కార్యాల యంలో మున్సిపల్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. అధికారుల అలసత్వంతో అక్రమార్కులు పెట్రేగిపోతున్నా రని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలన్నా రు. ఇప్పటికే చేపట్టిన విచారణతో గుర్తించిన ఖాళీ స్థలాలను అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకుందామని, అంతవరకు అక్ర మాలు జరగకుండా ఆపాలని సూచించారు. అక్రమాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దన్నారు. అధికారులు ఉదాసీ నంగా వ్యవహరించడం వల్లే అక్రమార్కులు ఇష్టానుసారం కబ్జాలకు పాల్పడుతున్నారని కాబట్టి ఫోర్జరీ పట్టాల బాగోతా న్ని సైతం బయటపెట్టి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్, రెవెన్యూ హౌసింగ్ అధికారులు సమన్వయంతో అక్రమాల నిగ్గు తేల్చి అనర్హులను గుర్తించాలన్నారు. ఇప్పటికే ఇత ర ప్రాంతాల వారితో గంటా ఊరు కాలనీ అసాంఘిక శక్తుల కు అడ్డాగా మారిందని అసహనం వ్యక్తం చేశారు. కాబట్టి అధికారులు రెండు, మూడు రోజులు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లి పారద ర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ ఇన్బనాధన్, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి స్నేహలత, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక చేయూత

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదకి ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం



ఆర్థిక సాయం చేశారు. గూడూరు నియోజకవర్గం చెన్నూరు గ్రామం లోని దేవాంగ సోదరుడు కటికాల వెంకటరమణయ్య మగ్గం నేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత రెండు సంవత్సరముల నుండి అనా రోగ్యంతో బాధపడుతున్నాడని, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నార ని, జీవనోపాధి కూడా లేదని, చెన్నూరు దేవాంగ సంఘ కార్యకర్తలు, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం కార్యవర్గం దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా దేవాంగ సంఘం ద్వారా విరాళములు సేకరించి మొత్తం రూ.33,020లు చెక్కు చెన్నూరు దేవాంగ సంఘం వారికి అందజేయగా బాధితుడైన కటికాల వెంకటరమణయ్యకి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాగ బత్తిన శ్రీనివాసులు, కటికాల హరికృష్ణ, మధిర సునీలు, మన్నే రమణయ్య, కటికాల రాఘవేంద్ర, కటికాల శేషు, మధిర బాలయ్య, మన్నే కిరణ, ఆకాశం బాల గురవయ్య, బుర్ర చంద్రమోహన్, పముజుల మోహన్, కర్ణ భాస్కర్, పృథ్వి రాఘవ, పృథ్వి సుబ్బయ్య, కటికాల చలమయ్య, కొండ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆత్మఅర్పణ దినోత్సవం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణం దినోత్సవం సందర్భంగా వాసవి మహిళా సమాజం ఆధ్వర్యంలో మొదటిసారిగా 102 మహిళల బుట్ట సారెను స్థానిక గూడూరు శివాలయం వద్ద నుండి కన్యకా పరమేశ్వర దేవ స్థానం వరకు మంగళ వాయిద్యాల అమ్మ నామస్మరణతో తీసుకు వచ్చి అమ్మవారికి సమర్పించారు. వాసవి మహిళా సమాజం అధ్యక్ష ఉపాధ్యక్షురాలు చంద్రకళ, సుప్రజా మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన వాసవి మహిళాసమాజం ఆధ్వర్యంలో ఈ కార్యక్రము మొదటిసారిగా నిర్వహించామని రాబోయే రోజుల్లో అనేక కార్యక్ర మాలు నిర్వహిస్తామని తెలిపారు.



## వసంత పంచమికి అక్షరాభ్యాసం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**

వెదురుకుప్పం మండలం దేవళంపేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సోమవారం వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాఠశాల కరస్పాం డెంట్ గుణశేఖర్ తెలిపారు. నూతనంగా చేరు విద్యార్థులకు వేద పండితులచే మంత్ర పుష్పార్చనలతో అక్షరాభ్యాస కార్యక్రమం చేయించనున్నట్లు తెలియజేశారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



**తడ, మేజర్‌న్యూస్:** స్విమ్స్ ఆధ్వర్యంలో గురువారం తడ మండ లంలోని రామాపురం పిహెచ్‌సి పరిధిలోని వేనాడు సచివాలయం, పేర్నాడు పరిధిలోని దామరాయ సచివాలయంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్‌స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్ర మంలో పేర్నాడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమణయ్య, రామాపురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మస్తానయ్య, స్విమ్స్ మెడికల్‌ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, సర్పంచులు అన్నపూర్ణ, జి.వెంకటేశ్వర్లు, తిరుపాలయ్య, నాగమణి, పంచాయతీ కార్యదర్శులు నరేష్, శ్రీను, వరుణ్, పిహెచ్ఎన్ నాగమణి, సూపర్‌వైజర్లు రాజకుమారి, చిన్న స్వామి, ఎంఎల్‌హెచ్‌పిలు ఎం.స్వప్న, శివరంజని, ఏఎన్ఎంలు ఆర్.శ్రీలక్ష్మి, సుశీల, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.







# జపాన్ రాయబారితో శ్రీసిటీ ఎండీ సమావేశం

తడ (శ్రీసిటీ) మేజర్ న్యూస్ : జపాన్ కాన్సుల్ జనరల్ మునియో తకాహషి ఆహ్వానం మేరకు, భారత్ లోని జపాన్ రాయబారి ఒనో కెయిచి గౌరవార్థం చెన్నైలో నిర్వహించిన స్వాగత కార్యక్రమానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హాజరయ్యారు. గత నవంబర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తొలిసారిగా చెన్నై పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా రాయబారిని సత్కరించిన డా. సన్నారెడ్డి, జపనీస్ సంస్థలకు భారతదేశంలో రెండవ అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా ఆవిర్భవించిన శ్రీసిటీ గురించి ఆయనకు వివరించారు. అనేక జపనీస్ కంపెనీలకు నిలయంగా మారుతున్న శ్రీసిటీలోని సుస్థిర పర్యావరణ వ్యవస్థను ప్రధానంగా ఆయన దృష్టికి తెచ్చారు. శ్రీసిటీ అభివృద్ధి, వ్యాపార అవకాశాలకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చలు జరిపేందుకు రాయబారి ప్రత్యేక ఆసక్తిని కనబరిచారు. టోక్యోలో ఇటీవల ముగిసిన ఆటోమోటివ్ వరల్డ్ ఎక్స్‌పో 2025లో శ్రీసిటీ పాల్గొని, పారిశ్రామిక ప్రయోజనాల ప్రదర్శన మరియు ప్రపంచ పెట్టుబడిదారుల చర్చలతో బలంగా తన ఉనికిని చాటుకున్న తీరును డాక్టర్ సన్నారెడ్డి ఆయనకు వివరించారు. జపనీస్ తయారీదారులు తమ ప్రధాన వ్యాపార గమ్య స్థానంగా శ్రీసిటీని ఎంపిక చేసుకునేందుకు ఈ ఆటో ఎక్స్‌పో తమకు ఓ అద్భుత వేదికగా ఆయన పేర్కొన్నారు.

# మహా శివరాత్రిలో భక్తులకు వైద్య సేవలు అందించండి

## – అపోలో వైద్యులతో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి ఉత్సవాలకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ మద్దతు గురించి చర్చించడానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చెన్నై అపోలో మెయిన్ బ్రాంచ్ అపోలో హాస్పిటల్స్ సిఇఒ నవీన్. సీనియర్ వైద్యులు. వైద్య నిపుణులతో కలిసి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఫిబ్రవరి 21 నుండి మార్చి 4 వతేదీ వరకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం, శిక్షణ పొందిన వైద్య సిబ్బందిని నియమించడం అత్యవసర వైద్య పరికరాలు అందించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అపోలో హాస్పిటల్స్ సహాయం కోరారు. ఈ పవిత్ర ఉత్సవంలో లక్షలాది మంది భక్తులు శ్రీకాళహస్తిని సందర్శించే అవకాశం ఉన్నందున, ప్రథమ చికిత్స. అత్యవసర వైద్య సంరక్షణ అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ సిఇఒ నవీన్. యాజమాన్యం సానుకూలంగా స్పందించి సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పూర్తి మద్దతును అందించడానికి అంగీకరించారు. ప్రజారోగ్యం పట్ల అపోలో హాస్పిటల్స్ యాజమాన్యం చూపిన అంకితభావానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# తిరుపతిలో కుళ్లి పోయన చికెన్ అమ్మకం...

# చికెన్ సెంటర్‌ను చేసిన అధికారులు

**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** తిరుపతిలోని దేవేందర్ థియేటర్ రైల్వే కాలనీ పరిధిలో చందు చికెన్ షాప్ లో వారం క్రితమైనటువంటి కూలిపోయిన చికెను తక్కువ ధరకు అమ్మడంతో, కొంతమంది వినియోగదారులు ఎగబడి కొనుక్కోవడం జరిగింది. అయితే తీసుకున్న చికెను ఇంటికెళ్లి చూడగా ఫంగసు(బూజు) కుళ్ళిన వాసన రావడంతో, తీసుకున్న వినియోగదారులు మరలా షాపు అతనికి ఇచ్చేసి మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో మున్సిపాలిటీ అధికారులు వచ్చి షాపు యాజమాన్యానికి నోటీసులు అందించి షాపును సీజ్ చేశారు.




# మేకలపై చిరుత దాడి.. భయాందోళనలో గ్రామస్తులు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో అడవిచేను అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లిన మేకలను చిరుత దాడి చేసి చంపినట్లు స్థానికులు తెలుపుతున్నారు. వివరాలలోకి వెళితే గుడిపాల మండల కేంద్రంలోఅడవి చేను గ్రామంలో రామకృష్ణ అనే రైతుమేకలను మేపుకుంటూ జీవనం సాగించేవాడు. రోజు మాదిరిగానే మేకలను అటవీప్రాంతంలో మేపడానికి మేకలను తీసుకెళ్లాడు. ఇది గ్రహించిన చిరుత సుమారు 5 మేకల పై దాడి చేసి చంపినట్లు స్థానికులు తెలుపుతున్నారు.గత కొన్ని రోజులుగా ఒంటరి చిరుత అడవి ప్రాంతంలో తచ్చాడుతూ గ్రామస్తులను భయభ్రాంతులను గురి చేస్తున్నది. గురువారం మధ్యాహ్నం మేతకు వెళ్లిన మేకల పై దాడి చేసి ఐదు మేకలను చంపినట్లు రామకృష్ణ రైతు తెలిపారు. ఇది గమనించిన గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు గత కొన్ని రోజులుగా చిరుత జాడలను గ్రహించి అటవీశాఖ అధికారులకు సమాచార ఇచ్చిన,పట్టించుకోకుండా ఈరోజు జంతువుల పై దాడి చేయడం గ్రామస్తులు తీవ్రంగా ఖండిస్తున్నారు. గ్రామస్తులు సమాచారము ఇచ్చిన వెంటనే అటవీశాఖ అధికారులు జాగ్రత్త వహించి,ఉంటే తమ మేకలను నష్టపోయే వాళ్ళము కాదు అని రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు.



# అక్రమ అటవీ సామ్రాజ్యానికి డాన్.. పెద్దిరెడ్డి

## -అక్రమంగా అనుభవించడం వైసిపి నేతలకే చెల్లు
## -టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం మంగళంపేట గ్రామ ప్రాంతంలోని ఆక్రమించుకున్న అటవీ సామ్రాజ్యానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి డాన్ అని టిడిపి సీనియర్ నేత,తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ మండిపడ్డారు.గురువారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంగళంపేట అటవీ ప్రాంతంలో పెద్దిరెడ్డి అక్రమంగా 100 ఎకరాలకు పైగా ఆక్రమించి వ్యవసాయ క్షేత్రంగా మార్చుకున్నారని,దీనికి తోడు అక్కడికి వెళ్ళడానికి సుమారు మూడు కిలోమీటర్ల మేరకు మార్కెట్ యార్డ్ నిధులతో బీటీ రోడ్డు, ఇనుప కంచె ఏర్పాటు చేసుకున్నారని ధ్వజమెత్తారు.ఆయన పేరుతో ఉన్న 23.69 ఎకరాల భూమి..నేడు 75.75 ఎకరాలకు ఎలా పెరిగిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్ర అప్పు పది లక్షల కోట్లకు పైగా చేరిందని అన్నారు. ఏడాదికి 71 వేల కోట్లు అసలు,వడ్డీతో కలిపి 1,40,000 కోట్లు ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై భారం పడిందని వాపోయారు.అసైన్డ్ భూములను అక్రమంగా ఆక్రమించుకుని విలాసవంతమైన భవనాలు కట్టుకుని అనుభవించడం దేశంలో ఒక్క వైసీపీ నేతలకే చెల్లుతుందని ఎద్దేవా చేశారు.గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎం గా ఉన్న సమయంలో ఇడుపులపాయలో వందల ఎకరాలు అసైన్డ్ భూముల్ని ఆక్రమించుకుని ఎస్టేట్‌గా మార్చుకున్నారని,వాటిపై ప్రతిపక్షాలు వివాదం చేయడంతో గత్యంతరం లేక తిరిగి ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం గత ప్రభుత్వంలో సకల శాఖ మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి కూడా కడప జిల్లాలో వందల ఎకరాలు అటవీ భూమిని ఆక్రమించుకుని ఫామ్ హౌస్ కట్టుకున్నారని అన్నారు. పంచాయతీ రాజ్,అటవీ శాఖ,గనులు, విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేసిన పెద్దిరెడ్డి..రాష్ట్రవ్యాప్తంగా చేసిన అవినీతికి అంతే లేదని, తద్వారా వేల కోట్లు వెనకేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు గుంతలమయమై అద్వానంగా తయారైనా పట్టించుకోకుండా,వీరి వ్యవసాయ క్షేత్రాలకు మాత్రం అద్దం లాంటి బిటి రోడ్లను, విలాసవంతమైన భవనాలను నిర్మించుకుని మహారాజు లాగా కులికారని ఛీత్కరించారు.ప్రపంచ బ్యాంకు నుండి అలాగే ఇతర మార్గాల నుంచి తెచ్చిన లక్షలాది రూపాయల అప్పును అమరావతి పోలవరం నిర్మాణానికి ఖర్చు చేయకుండా,వారి విలాసాలు జల్సాలకు ఖర్చు చేయడం సిగ్గుచేటన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై ఇప్పటికే విచారణ ప్రారంభమైందని, తప్పు చేసిన ఏ ఒక్కరిని జగన్ మోహన్ రెడ్డి తో సహా వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి మునుస్వామి యాదవ్,బీసీ నాయకులు హేమంత్ యాదవ్,మీడియా కోఆర్డినేటర్ చెంగయ్య పాల్గొన్నారు.



# తాగునీళ్లు ఇచ్చి దాహార్తి తీర్చండి మహాప్రభూ...

## - మాలలమంటూ నిర్లక్ష్యం
## - మహిళల గోడు వెళ్లబుచ్చుకుంటూ కన్నీళ్లతో న్యాయం చేయమని వేడుకోలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని మఠం గ్రామపంచాయతీ సంతూరు గ్రామానికి చెందిన సుమారు 10 కుటుంబాల దళిత మాల కులానికి చెందిన వ్యక్తులు చెరువు అంచున ఇళ్ల నిర్మాణం చేసుకొని జీవిస్తున్నారు. దీనికి రాజకీయ రంగు పులిమి కొంతమంది మీరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటేశారని మీరు చెరువులో ఇల్లు నిర్మించుకున్నారని ఖాళీ చేయాలని నోటీసులు ఇస్తూ వేధిస్తూ అలాగే గత ఎనిమిది రోజుల నుండి చిన్న బిడ్డలు మహిళలు తాగునీరు లేక అవస్థలు పడుతున్నామని స్థానిక శాంతిపురం మండల అభివృద్ధి అధికారికి కన్నీళ్లతో సమస్య చెప్పుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన మండల అభివృద్ధి అధికారి ప్రజాస్వామ్యంలో అందరికీ తాగునీటి సౌకర్యం కల్పించాలని ఇది రాజ్యాంగం కల్పించిన హక్కుని సాయంత్రం లోపు మీ నీటి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో అక్కడినుండి మహిళలు వెనుతిరిగారు. ఈ విషయాన్ని దళిత నేతలు దేవరాజు మాదిగ, బాల చంద్రబాబు మాల తీవ్రంగా ఖండిస్తూ మొదట తాగునీరు అందిం చని పంచాయతీ కార్యదర్శి మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని అలాగే భారత రాజ్యాంగంలో ఓటు హక్కు అనేది వజ్రా యుధం లాంటిదని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును ఎవరికైనా వినియోగించుకోవచ్చని కానీ కొంతమంది ఉద్దేశపూర్వకంగా దళిత మాలలకు నీటి వసతిని లేకుండా చేయడానికి తీవ్రంగా ఖండి స్తూ చెరువుల్లో ఆక్రమంగా పంటలు పండిస్తున్న పట్టించుకోని అధికారు లు కేవలం దళిత మాలలకు మాత్రం ఏ విధంగా నోటీసులు ఇచ్చారు. అర్థం కావడంలేదని ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి పిడి దృష్టికి, కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్తామని అప్పటికి న్యాయం జరిగిన పక్షంలో మండల సచివాలయం ముట్టడిస్తామన్నారు.



## పొగ మంచు తెర కట్టిన.... పులిగుండు ప్రకృతి అందాలు...

**– పొగ మంచు మధ్యలో దోబూచులాడుతున్న పులిగుండు అందాలు...**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పొగమంచుల్లో అందాలు అంటే, పొగమంచు కారణంగా కొండలు, గిరిశిఖరాలు, అందంగా కనిపించడం. పొగ మంచు అందాలను ఆస్వాదించడానికి పర్యాటకులు వస్తారు. పొగమంచు అందాలను ఆస్వాదించడానికి పర్యాటకులు చేసే పనులు: మబ్బులకు పైనుండే గిరిశిఖరాలు చూడడం, కొండల నడుమ పాలనురగలా తేలియాడే మంచు మేఘాలు చూడడం, ప్రకృతి చిత్రాలు, వాటిని తమ కెమెరాలు బంధించడం వంటి పనులు చేస్తుంటారు. ప్రకృతి ప్రేమికులు ఒక్కసారైనా తప్పక చూడాల్సిన ప్రదేశం అందమైన పులిగుండు ఇది.. మేఘాలను పట్టుకోవచ్చు అనే ఫీలింగ్ కలిగే ప్రంతం అది.. ఈ పులిగుండు పై నిలబడితే మేఘాల్లో తేలిపోయే ఫీలింగ్ కలుగుతుంది. కేవలం సినిమాల్లో మాత్రమే కనిపించే ఎత్తయిన కొండలపై కనిపించే ప్రకృతి అందాలు మన కళ్లముందే ఆవిష్కరించే ప్రాంతం అది.. అందుకే ఇప్పుడు అందరి చూపు ఈ సరికొత్త పర్యాటక ప్రాంతంపై పడింది. పెనుమూరుకు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పులిగుంటేశ్వర స్వామి దేవాలయం పరిసర ప్రాంతంలో పచ్చని పైరులు, మామిడి తోపుల మధ్య చూసేందుకు ప్రకృతి అందాలను ఇట్టే ఆకట్టుకునే విధంగా సుమారు వెయ్యి అడుగుల ఎత్తులో ఉండే ఈ రెండు కొండల కలయికే ఈ పులిగుండు, గురువారం ఉదయం పెనుమూరులో కురిసిన పొగ మంచు తెరలు పులిగుండు ప్రకృతి అందాలు ఇట్టే చూపర్లను ఆకట్టుకున్నాయి. దట్టమైన పొగ మంచుల మధ్య రెండు కొండలను చొచ్చుకు వస్తున్న దృశ్యాలను ప్రకృతి ప్రేమికులు తమ కెమెరాలు క్లిక్... క్లిక్... మనిపించారు. ఉదయం 8 గంటల వరకు పొగ మంచు తెరల పులిగుండు అందాలను పర్యాటక ప్రేమికుల ఆస్వాదిస్తూ ఉన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

**– చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** వాహనదారులు వాహనాలను నడిపే సమయంలో రోడ్డు భద్రతా నియమాలను దృష్టిలో ఉంచుకుని వాహనాలను నడపాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా గురువారం చిత్తూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వద్ద గల ఆర్టీఓ కార్యాలయం నుండి మోటార్ వాహనాల ర్యాలీని జిల్లా కలెక్టర్ డిటిసి నిరంజన్ రెడ్డితో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ దర్గా సర్కిల్, ఎంఎస్ఆర్ సర్కిల్ మీదు గా గాంధీ సర్కిల్ కు చేరుకొని తిరిగి పి వి కెన్ కళాశాల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 15 నుండి ఫిబ్రవరి 16 వరకు ఒక నెల రోజుల పాటు నిర్వహిస్తున్న సడక్ సురక్షా అభియాన్ కింద రోడ్డు భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తల పై పలు అవగాహనా కార్యక్రమాలను చేపట్టాడుతున్నామన్నారు. అవగాహన కల్పించడంలో భాగంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్ ధరించి ద్వి చక్ర వాహనాలను నడపాలని, మత్తు పానీయాలు





సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా వాహనాలను నడపడం చేయకూడదని చిత్తూరు జిల్లా వాసులు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గత మూడు సంవత్సరాల కాలంలో సంభవించిన రోడ్డు ప్రమాదాల మరణాలలో ద్విచక్ర వాహనదారులు అధిక సంఖ్యలో మరించినట్లు గణాంకాలు తెలుపుతున్నాయన్నారు. యువత మత్తు పానీయాలు సేవించడం, అతివేగంగా వాహనాలను నడపడం ద్వారా కూడా మరణాలు అధిక సంఖ్యలో నమోదవుతున్నాయన్నారు. రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా జాతీయ రహదారుల పై బ్లాక్ స్పాట్ లను గుర్తించి జాగ్రత చర్యలు చేపడుతున్నామని, గుంతలను పూడ్చడం, పెండింగ్ ఉన్న రోడ్డు పనులను పూర్తి చేస్తున్నామన్నారు. ప్రజలు కుటుంబాల గురించి ఆలోచించాలని, ద్విచక్ర వాహనాదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ సునీల్ కుమార్, ఎంవిఐలు, తదితరులు పాల్గొన్నారు.

## దురాక్రమణ చేసిన అటవీ భూములను ప్రభుత్వానికి అప్పజెప్పాలి

**– టిడిపి జిల్లా నాయకులు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మాజీ అటవీ శాఖ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆక్రమించుకున్న అటవీ భూములను ప్రభుత్వానికి అప్పజెప్పాలని టిడిపి జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకిటీల, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చుడాచైర్మన్ కటారి హేమలత, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ మీడియా ద్వారా తెలియజేశారు. గురువారం చిత్తూరు నగరంలోని స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు నియోజకవర్గంలోని పులిచెర్ల మండలం, మంగళంపేట రెవెన్యూ



పరిధిలోని అటవీ ప్రాంతంలో అక్రమంగా అటవీ భూమిని ఆక్రమించుకున్నారని, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా నిర్మించుకున్న పెద్దిరెడ్డి అక్రమ అటవీ సామ్రాజ్యం పైన, రెవిన్యూ రికార్డులలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యుల పేరు పై ఉన్నటువంటి 75 ఎకరాలకు సంబంధించిన భూమి వివరాలను ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో గ్రామానికి చాలా దూరంగా అడవిలో 215 సర్వే నంబరులో 17.49 ఎకరాలు, 26 సర్వే నంబరులో 6 ఎకరాల పట్టా భూమి ఉన్నట్లు ఫెయిర్ అడంగల్, ఫీల్డ్ మెజర్మెంట్ బుక్ (ఎఫ్ఎంబీ)లో స్పష్టంగా రికార్డయింది. దానికి సరిహద్దులుగా రిజర్వు పారెస్ట్ ఉన్నట్టు రికార్డుల్లో ఉంది. అవి 1952లో చేసిన సర్వే ప్రకారం రూపొందించిన రికార్డులు, ఆ రెండు సర్వే నంబర్లలోని పట్టా భూమి మొత్తం పెద్దిరెడ్డి కుటుంబం స్వాధీ నంలో ఉంది, వీటన్నిటి పైన కూటమి ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించడానికి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ తో పాటు ఉన్నతాధికారులతో ఎంక్వైరీ కమిటీ వేయడం జరిగిందని .మరిన్ని వాస్తవాలు తొందరలోనే ప్రజలకు వెల్లడించి పెద్దిరెడ్డి తో సహా దోషులపై కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కార్జాల అరుణ, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ మెంబర్ విజయకుమార్ పాల్గొన్నారు.

### రథసప్తమికి తిరుపతి-తిరుమల మధ్య

## అదనంగా 500 బస్సు ట్రిప్పులు

**– డిపిటిఓ నరసింహులు వెల్లడి**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 4వ తేదీ తిరుమలలో జరిగే రథసప్తమి వేడుకలకు తిరుపతి-తిరుమల మధ్య 2100 ట్రిప్పులు నడపడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఏపీఎస్ ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి (డినరసింహులు జి.నరసింహులు తెలిపారు. 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు తిరుమలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీవారిని దర్శించుకునే అవకాశం ఉందన్నారు. నాలుగవ తేదీ ఒక్కరోజు మాత్రమే సుమారుగా లక్ష మంది భక్తులు తిరుమలకు వస్తారని అంచనా వేసి,దీనికి అనుగుణంగా తిరుపతి, తిరుమల మధ్య 2100 ట్రిప్పులను నడుపుతామన్నారు.సాధారణ రోజుల్లో 1500 నుండి 1600 ట్రిప్పులు తిప్పుతామని,రథసప్తమి కాబట్టి అదనంగా మరో 500 ట్రిప్పులు తిప్పుతామని ఆయన వివరించారు. వివిధ బస్టాండ్లలో రద్దీని పర్యవేక్షించడానికి అధికారులు కూడా నియమించడం జరిగిందన్నారు. అదేవిధంగా వివిధ బస్టాండ్ లలో రద్దీకి కనుగుణంగా కండక్టర్లతో టికెట్ బుకింగ్ అలాగే డిస్పాచ్‌లను పెంచుకోవాలని సంబంధిత డిపో మేనేజర్లకు ఆదేశాలు జారీ చేశారు. మూడవ తేదీ నుండి 5వ తేదీ వరకు తిరుపతి తిరుమల మధ్య మాత్రమే కాకుండా తమిళనాడు, కర్ణాటకలోని వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు.ఇందులో తిరుపతి-కంచి 10,తిరుపతి-నెల్లూరు 13,తిరుపతి-చెన్నై 4,తిరుపతి-బెంగళూరు 10 బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. రథసప్తమికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విధాల తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని డిపిటిఓ నరసింహులు తెలిపారు.

## శ్రీ శక్తి పీఠంలో శ్రీ రాజశ్యామలా నవరాత్రులు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలం లోని రాయల చెరువులో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో గురువారం శ్రీ రాజశ్యామలా దేవి నవరాత్రులు ఘనంగా ప్రారంభం అయినాయి. మొదటి రోజున శ్రీ రాజశ్యామలా దేవికి కుర్తాళం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతజీ శ్రీశ్రీశ్రీ రమ్యానందభారతీ స్వామినీ ఆధ్వర్యంలో వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో దేవికి ఘనంగా అబిషేకం నిర్వహించారు. తదుపరి శ్రీ రాజశ్యామలాదేవికి నాగవల్లీ దళముల (తమలపాకుల) విశిష్టాలంకరణ జరిగినది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సర్వభూపాల వాహనం ట్రయల్ రన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి రథసప్తమిలో వినియోగించే సర్వభూపాల వాహనం పటిష్టతను పరిశీలించేందుకు గురువారం టిటిడి అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. శ్రీ మలయప్ప స్వామివారు విహరించే అన్ని వాహనాల్లోకి సర్వభూపాల వాహనం ఎక్కువ బరువుగా ఉంటుంది. ఈ వాహన సేవ సమయంలో వాహనబేరర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్ట్ కు రూ.10 లక్షలు విరాళం

తిరుపతికి చెందిన బ్లిస్ హోటల్స్ గ్రూప్ ఛైర్మన్ ఎం. సూర్యనారాయణ రెడ్డి దంపతులు టిటిడి ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్ట్ కు రూ.10,00,116 విరాళాన్ని గురువారం అందించారు.ఈ మేరకు చెక్‌ను టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరికి తిరుమలలోని అడిషనల్ ఈవో క్యాంపు కార్యాలయంలో అందించారు, ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.



## స్పర్శ ర్యాలీ నిర్వహించిన వైద్యాధికారులు



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్పర్శ ప్రోగ్రాం ద్వారా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ ఎంబిబిఎస్, డాక్టర్ ప్రియాంక ఎంబిబిఎస్ మెడికల్ ఆఫీసర్స్ మరియు శ్రీనివాస్ మూర్తి కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలికి డాక్టర్ సుదర్శన్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఆరోగ్య శ్రీ, పీహెచ్‌సీలు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, ఎంఎల్, ఎంఎల్ హెచ్‌పిలు పాల్గొన్నారు.

## జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షునిగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షునిగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఎన్నికైనారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని వైసీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులుగా నియమితులైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా భూమనకు శాలువ కప్పి పుష్పగుచ్చంతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ భూమన కరుణాకర్ రెడ్డి నాయకత్వంలో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులుగా పనిచేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికై నిరంతర పోరాటం చేస్తానని, తనపై ఎంతో నమ్మకంతో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులుగా అవకాశం కల్పించిన పెద్దలు అందరికీ కృతజ్ఞతగా వుంటానన్నారు. అనంతరం తన వెంట వచ్చిన పార్టీ నేతలను భూమనకు పరిచయం చేశారు. అనంతరం జిల్లా రైతు విభాగం అధ్యక్షులు గా నియమితులైన మల్లం చంద్రమౌళిరెడ్డి, జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు చిన్ని యాదవ్ లతో పార్టీ బలోపేతానికి చేపట్ట వలసిన కార్యక్రమాలపై భూమన చర్చించారు. అనంతరం భూమన అభినయ్ రెడ్డిని కూడా కలసి పుష్ప గుచ్చం అందించి శాలువాలతో సత్కరించారు. భూమనను కలసిన వారిలో తిరుపతి రూరల్ మండల వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, మునీశ్వర రెడ్డి, ఓబుల్ రెడ్డి, హరికృష్ణారెడ్డి, చిలమంద హరికృష్ణ, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, సాయి రాయల్, శశిధర్ రెడ్డి, ప్రసాద్, నవీన్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఓంప్రకాష్, ముబారక్ లు వున్నారు.

## మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన బొజ్జల బృందమ్మ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు మాతృమూర్తి బొజ్జల బృందమ్మ శ్రీకాళహస్తి పట్టణం బాబు అగ్రహారం హై స్కూల్ లో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది, మధ్యాహ్న భోజనం విద్యార్థిని, విద్యార్థుల మరుగుదొడ్లను పరిశీలించి వారితో మమేకమై భోజన వసతి సౌకర్యం అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం కొంతమంది విద్యార్థులను పలకరిస్తూ మధ్యాహ్న భోజన సౌకర్యం ఎలా ఉంది అని, విద్యార్థుల యొక్క మరుగుదొడ్లలో నీళ్ల లీకేజీని స్వయంగా పరిశీలించి భోజనం యొక్క నాణ్యతను, మరుగుదొడ్లలో నీళ్ల లీకేజీని శ్రీకాళహస్తి ఎంఈఓతో చర్చించి తక్షణమే నాణ్యమైనటువంటి భోజనం, నీళ్ల లీకేజీని మెరుగుపరచాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లీశ్వరమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, మాజీ టౌన్ బ్యాంకు డైరెక్టర్ బాలు. ఢిల్లీ బాబు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## జీడీ నెల్లూరు నియోజకవర్గ వైసిపి మహిళా అధ్యక్షురాలుగా రాధిక



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్‌సీపీ మహిళ అధ్యక్షురాలుగా వెదురుకుప్పం ఎంపీటీసీ సభ్యురాలు రాధిక పురంధర్ రెడ్డి నియమితులయ్యారు. రాష్ట్ర వైసిపి అధినేత వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి రాధికా పురంధర్ రెడ్డిని నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా నియోజకవర్గంలో వైసిపి పార్టీ విజయానికి కృషిచేయునట్లు పేర్కొన్నారు. రాధికా పురంధర్ రెడ్డి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన సందర్భంగా వెదురుకుప్పం మండలంలోని వైఎస్ఆర్పిపి పార్టీ నాయకులు హర్షాన్ని వ్యక్తం చేశారు. సరైన సమయంలో సరైన నాయకత్వాన్ని కోరుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు అభినందనలు తెలిపారు.

## వంకను ఆక్రమిస్తున్నారు!

**- పట్టించుకోని ఇరిగేషన్, ఫారెస్ట్ అధికారులు**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం రాజుల కండ్రిగ గ్రామంలోని సద్దికుటిమడుగు చెరువు నుంచి కలుజు అవుట్ ఫ్లో నీరు పోవు వంకను పక్క రైతులు పూర్తిగా ఆక్రమించుకోని జెసిబి సహాయముతో పూర్తిగా కట్టడం జరుగుతున్నది. దీని వలన కడివేడు చెరువు కు నీరు వెళ్లకుండా క్రింది గ్రామాలకు నీరు వెళ్తుంది. రెవిన్యూ శాఖ నిర్లక్ష్యం వల్లే ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని కావున ఇప్పటికైనా గ్రామ రెవెన్యూ అధికారి గ్రామాల్లో పర్యటిస్తే ఇలాంటి అక్రమాలు జరగవు అని కనీసం ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వాగును సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయవలసిందిగా గ్రామస్తులు వాపోతున్నారు.

# దేశం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ఆణిముత్యం గాంధీ

**- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మహాత్ముడు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శనీయుడని నవభారత నిర్మాణానికి గాంధీ మహాత్ముడి బోధనలే మార్గదర్శనీయమని యువత మహాత్ముడు గాంధీజీ మార్గంలో నడవాలని దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఆణిముత్యం గాంధీజీ అని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయుడుపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి నేపథ్యంలో మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసావాదంతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మహనీయులు మహాత్మా గాంధీ అని కొనియాడారు. తెల్లదొరలు ఎంత అహింస వాదం చేసిన శాంతి మార్గంలో అందరిని కలుపుకొని స్వాతంత్ర్య ఉద్యమం కోసం అడుగులు వేశారు అని ఆయన పేర్కొన్నారు.గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆయన అడుగుజాడల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, పెళ్లకూరు మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, ఓజిలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య, పురుషోత్తం రాజు, గూడూరు సుధీర్ రెడ్డి, అవధానం సుధీర్, సుజాతమ్మ, కన్నేమ్మ తెలుగుదేశం పార్టీ నాయకులకు, తదితరులు, పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కాలేజీలో అమరవీరుల దినోత్సవం



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్-ఎస్) ఆధ్వర్యంలో జనవరి 30న, షహీద్ దివాస్(అమరవీరుల దినోత్సవం) ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసియన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ, బ్రిటీష్ వలస పాలన నుండి దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన వారిని గౌరవించటానికి మనదేశంలో అమరవీరుల దినోత్సవం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జరుపుకుంటామని తెలిపారు. దభారతదేశం యొక్క అహింసాయుత స్వాతంత్ర్యం పోరాటానికి నాయకత్వం వహించిన మహాత్మాగాంధీ జనవరి 30, 1948న జాతిపిత నాథూరామ్ గాడ్సే చేత హత్య చేయబడ్డ రోజున, భారతదేశం అమరవీరులైన నిస్వార్థ వీరులకు నివాళులర్పిస్తుందిని, దేశ స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారం కోసం వారి అచంచలమైన అంకితభావాన్ని గౌరవిస్తుందని తెలిపారు. షహీద్ దివస్ నాడు దేశ స్వాతంత్ర్యం కోసం అచంచలమైన దేశభక్తిని, నిస్వార్థ త్యాగాలకు గుర్తు గా ప్రాణాలర్పించిన వారికి విద్యార్థులు కృతజ్ఞతలు, గౌరవాన్ని తెలియజేస్తు నివాళులు అర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. సుధాకరబాబు, వైస్-ప్రిన్సిపాల్ డా.ఎస్. భాస్కరన్, ఆర్ డి డైరెక్టర్ డా.జి.ఎన్.కోదండరామయ్య, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ జె.మాధవన్, కోఆర్డినేటర్ గంగాధరన్, పీఆర్ ఓ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ వాలింటర్స్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపైన అవగాహన



**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** గురువారం స్థానిక శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.భువనేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హానికరమైన సైబర్ కార్యకలాపాలు ప్రజల భద్రతకు ఎలాంటి ముప్పును కలిగింపజేస్తున్నాయో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో కొన్ని ఉదాహరణలతో వివరిస్తూ పోలీస్ శాఖ వారి ద్వారా ప్రతి విద్యార్థిని ఈ కార్యక్రమాన్ని అవగాహన చేసుకుని దైనందిన జీవితంలో మెలకువగా వుండాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి మహిళా పోలీస్ స్టేషన్ సిఐ తమీమ్ అహ్మద్ విచ్చేసి కంప్యూటర్ ఆధారిత సైబర్ నేరాలే కాకుండా సెల్ ఫోన్ ద్వారా కూడా ఎలాంటి మోసాలకు పాల్పడుతున్నారో ఇతరత్రా ఓటీపీలు ఏవి వచ్చినా ఎలాంటి మెలకువలు పాటించాలో మొబైల్ లో వచ్చే ఇతరత్ర లింకుల పైన సమగ్ర అవగాహన కల్పిస్తూ అమ్మాయిల భద్రతా విషయాల పైన విద్యార్థినిలకు జరిగిపోయిన ప్రస్తుతం జరుగుతున్న అంశాలపై క్లుప్తంగా సోదారణంగా వివరించారు.మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ దీపిక మాట్లాడుతూ అమ్మాయిలు అంతర్జాలంలో కానీ సామాజిక మాధ్యమాల ద్వారా ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో ముఖ్యంగా ఇంటర్మీడియట్ దశలో ఏ విధంగా నడుచుకోవాలో తెలియజేశారు.ఏఎస్ఐ గిరిజమ్మ పలు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

## ప్లేస్‌మెంట్‌లో 9.02 లక్షల ప్యాకేజీకి ఎంపికైన పూర్ణిమ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు ప్రతిష్టాత్మకంగా టెక్సాస్ ఇన్స్ట్రుమెంట్స్ కంపెనీ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తం గా ఎంపిక చేసిన 30 ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల నుండి సుమారు 800 పై చిలుకు విద్యార్థులు రాత పరీక్షలో పాల్గొనగా 17 పాలిటెక్నిక్‌ల నుండి 98 మంది ఇంటర్ వ్యూకి ఎంపికయ్యారు. అందులో 7 పాలిటెక్నిక్ లకు సంబంధించిన 15 మంది విద్యార్థులు కంపెనీకి ఎంపిక అయ్యారు. ఈ 15 మందిలో పలమనేరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ నందు డిప్లొమా ఇన్ ఎలెక్ట్రికల్ అండ్ ఎలెక్ట్రానిక్స్ చివరి సంవత్సరం విద్యార్థిని ఎం. పూర్ణిమ, ఏడాదికి 9.02 లక్ష ల ప్యాకేజీతో ఎంపిక అయ్యారు. గురువారం గురువారం అభినందన సభ నిర్వహించి నట్లు తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ డా. బెహర శ్రీనివాస్, మాట్లాడు తూ.... మన సంస్థకు చిందిన విద్యార్థిని డిప్లొమో స్థాయి లోనే ఇంత పెద్ద ప్యాకేజీతో అంతర్జాతీయ కంపెనీకి ఎంపిక కావడం చాలా గర్వకారణం అని, మిగిలిన విద్యార్థులు కూడా దీనిని ఒక ఆదర్శంగా తీసుకుని మంచి ప్లేస్ మెంట్స్ సాధించాలని తెలిపారు. ప్లేస్మెంట్ అధికారి డా.జయపాల్ ను సంబంధిత అధ్యాపక బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా. మహమూద్, ప్రసన్న,డా. శ్రీవిద్య, డా.స్రవంతి, డా.జయపాల్‌తో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌లను పరిశీలించిన ఆర్డీఓ



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పుల్లూరు కలవకూరు స్వర్ణముఖి ఇసుక రీచ్ ను సూళ్లూరుపేట రెవిన్యూ డివిజనల్ అధికారి కిరణ్మయి యాదవ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఇసుక రీచ్‌లో ఉన్న వాటర్ లెవల్ ను తనిఖీ చేశారు.మరి కొద్ది రోజుల్లో ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఇసుక రీచ్ ను ప్రారంభించడం జరుగుతుందన్నారు.వారి వెంట తహసీల్దార్ ఎస్. ద్వారకానాథ్ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారికి సన్మానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** పీడీవో కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు పరిశీలించారు. అనంతరం మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని తాగు నీటి పైపులు లీకేజీ లేకుండా చూసుకోవాలన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం అని ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకోవాలన్నారు. అనంతరం స్థాయికి సర్పంచ్ ధనంజయవర్మ డిపిఓని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఇన్చార్జి ఈవోపీఆర్డి నాగరత్నమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** భారతదేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ చేసిన త్యాగాలు ఎనలేనివని కస్తూరిబా గాంధీ ట్రస్ట్ చైర్మన్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు డాక్టర్ పి.సి. రాయల్ కొనియాడారు. గురువారం స్థానిక గాంధీ రోడ్డు లోని కార్యాలయంలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.సి.రాయల్ మాట్లాడుతూ, గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గం నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన త్యాగం వల్లే దేశం స్వాతంత్ర్యం సాధించిందని, ప్రతి భారతీయుడు గాంధీజీ ఆశయాలను పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. వర్ధంతి సందర్భంగా సుమారు వెయ్యి మందికి పైగా పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు గాంధేయవాదులు, సంఘ సేవకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని మహాత్ముని సేవలను స్మరించుకున్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో రోగులకు కుర్చీలు ఏర్పాటు చేయండి...



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో ఫ్లోర్ ఓపి విభాగం దగ్గర రోగులు గంటల తరబడి నిల్చుకొని గంటల తరబడి నిరీక్షణ చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులుకు కుర్చీలు లేక గంటల తరబడి నిలబడే పరిస్థితి దాపురించింది. ఆసుపత్రి 2 ఫ్లోర్ రూమ్ నెంబర్ 10లో జనన మరణాలు నమోదు విభాగం దగ్గర సర్టిఫికెట్ల కోసం వచ్చే ప్రజలు గంటల తరబడి ఎదురు చూపులు చూస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది తొందరగా వారు పనులు చేయడంలో విఫలమ వుతున్నారు. బిడ్డ తల్లులు కూర్చోవడానికి కుర్చీలు లేక నిలబడి ఉండడంతో కాళ్లు నొప్పులు తట్టుకోలేక బాలింతలు. బిడ్డ తల్లులు నేల మీద కూర్చునే దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్. ఆర్ ఎం ఓ స్పందించి రోగులు నిలబడకుండా కుర్చీలు ఏర్పాటు చేయాలని రోగులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే చొరవతో శ్మశానం వాటికకు మార్గం సుగమం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నీరువాయి పాత హరిజనవాడకు చెందిన గ్రామస్తులకు గత 200 ఏళ్ళుగా పరిష్కారం కానీ స్మశానవాటిక సమస్యను ఎమ్మెల్యే ముందు ప్రస్తావించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు మరియు తహశీల్దార్ రమేష్ బాబుతో చరవాణి ద్వారా సంభాషించి సమస్య పరిష్కారానికి సులభమైందని గ్రామస్తులతో తెలపడంతో వాళ్ళుదీంతో రెండు శతాబ్దాల కల నెరవేరిందని ఆనంద వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రస్తుత క్లస్టర్ ఇంచార్జ్ డి ఇళంగోవ రెడ్డి అడవి శంకరాపురం ఆయకట్ట చైర్మన్ పద్దు రాజు ప్రకాష్ నాయుడు, జయచంద్ర నాయుడు ఎస్సీ సెల్ అధ్యక్షుడు అరుళ్ ప్రకాష్, నీరువాయి గ్రామ సర్పంచ్ గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగాలమ్మ గుడిలో దొంగలు పడ్డారు

**- హుండీ లను పగులగొట్టి నగదు దోచుకెళ్లిన దండుగులు**
**- ఆందోళన చెందుతున్న అమ్మవారి భక్తులు**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు టీచర్స్ కాలనీలో ఉన్న స్వయంభూ శ్రీ నాగాలమ్మ ఆలయంలో బుధవారం అర్ధరాత్రి దొంగలు పడ్డారు.ఆలయం గేటు తాళాలతో పాటు గేటు హుండీ, గుడి లోపల హుండీ పగులగొట్టి గేట్ అందులోని నగదును దోచుకెళ్లారు.ఉదయం ఆలయానికి విచ్చేసిన భక్తులు గేట్లు తెరిచి ఉండటాన్ని గుర్తించి అవాక్కయ్యారు. లోపలికి వెళ్లి చూడగా ఆలయంలోని రెండు హుండీ లు పగులగొట్టి ఉంది. అందులోని నగదును దోచుకెళ్లారు.స్వయంభూ శ్రీ నాగాలమ్మా ఆలయం దినదినాభివృద్ధి చెందుతుందని, అలాంటి సమయంలో ఈ దొంగతనం ఏందని ఆందోళన చెందుతున్నారు.పోలీసులు స్పందించి దొంగతనానికి పాల్పడ్డ వారిని త్వరగా పట్టుకొని శిక్షించాలని, ఇకపై ఇలాంటివి జరగకుండా చూడాలని నాగమ్మ అమ్మవారి భక్తులు కోరుతున్నారు.

## క్షణికావేశంలో తమ్ముడు చేతిలో అన్న దుర్మరణం



**కోట మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా కోట మండలంలో జరుగుమల్లి గ్రామంలో గౌడ సామజిక వర్గనికి చెందిన ఇద్దరు అన్న తమ్ముళ్ల లో అన్న కుమారి కోటయ్య వయసు 46 తమ్ముడు కుమారి మస్తానయ్య ల ఇరువురు మధ్య ఒకరి ఇంట్లో నీరు ఒకరి ఇంటి వైపు వస్తున్నాయన్న వాదోప వాదనలు జరిగి ఇరువురు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది ఈ క్రమంలో తమ్ముడు కుమారి మస్తానయ్య ఆవేశంలో అన్న కుమారి కోటయ్య తలపై రోకలి బండతో భలంగా కొట్టడంతో తీవ్ర రక్త శ్రావం జరగగా హుటా హుటిన కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు కుటుంభ సభ్యులు కు తెలిపారు ఈ సంఘటనపై సమాచారం తెలుసుకున్న కోట ఎస్ఐ పవన్ కుమార్ ఈ సంఘటనపై విచారణ చేపడుతున్నారు.

## పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎంఎస్ఎంఈ ఏడీ మూర్తి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎస్ ఎంఈ అడిషనల్ డైరెక్టర్ మూర్తి తెలిపారు. గురువారం చిత్తూరు డి ఆర్ డి ఏ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డి మాట్లాడుతూ చేతి వృత్తుల వారికి జీవనోపాదులు కల్పించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టిందన్నారు. ప్రధానంగా చేతి వృత్తిదారుల నైపుణ్యాన్ని వెలికి తీసి వారికి ఆదాయ మార్గాలు కల్పించాలన్న సదుద్దేశంతో ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని చేతి వృత్తిదారులు సద్వినియోగం చేసుకుంటే జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ఇందుకోసం ప్రభుత్వం పలు మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. ఈ పథకం ద్వారా చేతివృత్తుల వారికి తాము ఎంచుకున్న కళా రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించి, దానికి అనుగుణంగా పనిముట్ల కిట్లను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆసక్తి ఉన్న లబ్ధిదారులకు బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా ఈ పథకం ద్వారా ఎంపికైన ప్రతి లబ్ధిదారునికి లక్ష రూపాయలు రుణం ఇవ్వడం జరుగుతుందని, తదుపరి తీసుకున్న రుణాన్ని సక్రమంగా చెల్లిస్తే రెండో దఫా రెండు లక్షల వరకు రుణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హరీష్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా లబ్ధిదారులు ఎంపిక రుణాల మంజూరు, మార్కెటింగ్ సదుపాయాలు తదితర అంశాల గురించి వివరించారు. ఈ సమావేశంలో మెప్మా పీడీ రవీందర్,డిఐసి వెంకటరెడ్డి, డిపిఎంలు రవి, సరిత, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి గుణశేఖర్, ఏపీఎంలు మధుసూదన్, సుబ్బారెడ్డి, వెంకటరమణ, సురేష్ రవికుమార్ తదితర డిఆర్డిఏ అధికారులు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.






## అంగన్వాడీ కేంద్రాల పరిశీలన



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలను,అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణం పనులను గురువారం ఎంపీడీవో బాలాజీ, పంచాయతీ విస్తరణఅధికారి శారదాదేవి, పంచాయతీ కార్యదర్శులు, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్లతో కలిసి తనిఖీ నిర్వహించారు. చలమంగళం అంగన్వాడి కేంద్రాన్ని మండల యంపిపి రెడ్డెప్ప పరిశీలించారు. మౌలిక వసతుల కల్పన గురించి ఎంపీపీ రెడ్డెప్ప అంగన్వాడి వర్కర్‌ను అడిగి తెలుసుకున్నారు. నేలపల్లి, కొలత్తూర్, నడింపల్లి, గౌదమాకులపల్లి, పెదకాప్పల్లి, నగిరేపల్లి గ్రామాలలోని అంగన్వాడీ పాఠశాలలను కూడా ఈ సందర్భంగా పరిశీలించారు.

## పక్కా ఇళ్లు మంజూరు చేయాలి



**యాదమరి మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేయాలని. షికారిలు తాసిల్దార్ పార్థసారథికి గ్రామస్తులు వినతి పత్రం అందించారు. కినాటం పల్లి గ్రామపంచాయతీలోని షికారి కాలనీ నందు గురువారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. గ్రామానికి, రెవిన్యూ ,పోలీసు మండల అభివృద్ధి శాఖల అధికారులు పాల్గొన్నారు. షికారులు గ్రామంలోని సమస్యలను తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. మా గ్రామంలో 50 కుటుంబాలు ఉన్నాయి. ప్రభుత్వ పక్క గృహాలు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గతంలో నిర్మించిన పక్క గృహాలు నాసిరకంగా నిర్మించడంతో అన్ని శిథిలావస్థకు చేరుకున్నాయని అధికారులకు విన్నవించారు. అలాగే మాకు స్మశాన సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వం మాకు వ్యవసాయ చేసుకునేందుకు గతంలో భూములు 40 ఎకరాలు ఇచ్చిందని, నీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటామని మాకు బోరు మోటర్లు ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు. గ్రామంలో డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, వీధిలైట్లు లేకుండా రాత్రుల్లో పాములతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించారు. సమస్యలను సానుకూలంగా విన్న తాసిల్దార్ ప్రభుత్వం దృష్టికి మీ సమస్యలు తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాసిల్దార్ మాట్లాడుతూ షికారిలు జీవన ప్రమాణాలకు భంగం వాటిల్లకుండా జీవించేందుకు రాజ్యాంగం పౌర హక్కులు కల్పించింది. పోలీసు, అభివృద్ధి, రెవెన్యూ శాఖల సమన్వయంతో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ పార్థసారధి, కినాటం పల్లి, సర్పంచ్ డానియల్, రెవిన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్,, ఎస్సీ నాయకులు మురుగేషన్, కోడిగుట్ట రవి రమణ కుమార్ పోలీసు మండల రెవెన్యూ అభివృద్ధి శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ షూటింగ్ బాల్ పోటీలకు మొహమ్మద్ యూసఫ్ బాషా, టెక్నికల్ అఫీషియల్‌గా పరుశ రాముడు ఎంపిక

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఏషియన్ షూటింగ్ బాల్ పోటీలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ క్రీడాకారుడు మొహమ్మద్ యూసఫ్ బాషా, టెక్నికల్ అధికారిగా కర్నూలు జిల్లాకి చెందిన పరుశ రాముడు ఎంపికైనట్టు చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ మహేష్ మరియు కార్యదర్శి వేణుగోపాల్ తెలిపారు. ఫిబ్రవరి నెల 1 తేదీ నుంచి 3 వ తేదీ వరకు నేపాల్ దేశంలోని కోసి రాష్ట్రంలో నీ ఇతహరి పట్టణంలో జరుగునున్న రెండవ ఏషియన్ షూటింగ్ బాల్ పోటీలకు భారత క్రీడాకారుడు గా యూసఫ్, టెక్నికల్ అఫీషియల్‌గా పరశురాముడు ఎంపికైనట్టు షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి జీత్ రాజ్ తోమర్ నుంచి ఉత్తర్వులు అందినట్టు తెలిపారు. పోటీలలో పాల్గొనే భారత జట్టుతో ఏషియన్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. యూసఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లి కి చెందిన వారు, పరుశ రాముడు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ, షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ హోదా లో ఉన్నట్లు తెలిపారు. గత సంవత్సరంలో నిర్వహించిన మొదటి వరల్డ్ కప్ షూటింగ్ బాల్ పోటీలకు భారత జట్టు మేనేజర్‌గా వ్యవహరించినట్టు చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ పవన్ కళ్యాణ్, సభ్యులు సెల్వం, వివేక్, లోక నాథం, స్వాతి, జబీర్, సురేష్‌లు అభినందనలు తెలిపారు.



# బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకోండి

## కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాకు బీసీ, బ్రాహ్మణ, ఈబీసీ, కమ్మ, క్షత్రియ, రెడ్డి, వైశ్య, కాపు కార్పొరేషన్ల కింద రూ.47.05 కోట్లతో 1979 స్వయం ఉపాధి యూనిట్లు ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం కేటాయించిందని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ వారు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ కులానికి చెందిన వారికి 1174, బ్రాహ్మణ కార్పొ రేషన్లకు 9, ఈబీసీ కార్పొరేషన్ 89, కమ్మ కార్పొరేషన్‌కు 69, క్షత్రియ కార్పొరేషన్లకు 8, రెడ్డి కార్పొరేషన్‌కు 54, వైశ్య కార్పొరేషన్‌కు 12, కాపు కార్పొరేషన్‌కు 564యూనిట్లు ఏపీ బీసీ కార్పొరేషన్ హెడ్ ఆఫీస్ నుండి లక్ష్యంగా కేటాయించారన్నారు. ఇందుకు జిల్లాలో స్థిర నివాసం కలిగిన బీసీలు ఏబిసిడిఈ కేటగిరీలు, ఈబిసి, కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, బలిజ, తెలగ, ఒంటరి సామాజిక వర్గాల వారు ఫిబ్రవరి 7లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలకు 21 నుండి 60 సంవత్సరాలలోపు వయసు కలిగి (కాపు కార్పొరేషన్ వారికి మాత్రం వయసు 21-50 సం.ల మధ్యన), కులధ్రువీకరణ పత్రం, రేషన్‌కార్డు, వయస్సు ధృకరణ పత్రం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతాలతో సంబంధిత సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ వారి సహకారంతో వెబ్సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కొరకు మండల పరిషత్, మున్సిపాలిటీ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు.

# తిరుపతి నగరంలో పారిశుద్ధ్య పనులకు ప్రత్యేక ప్రణాళికలు

## కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణపై గురువారం మధ్యాహ్నం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజినీరింగ్, ఆరోగ్య శాఖ అధికారులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాపై ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. వీటిని పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. కొంత మందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి గ్యాంగ్ వర్క్ చేయించాలని అన్నారు. నగరంలో విలీనమైన పంచాయతీల్లో ఎక్కువ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేం దుకు చేపట్టిన ప్రణాళికలు పక్కగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డి.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్లు, మేస్త్రిలు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ముగిసిన పురందరదాసు ఆరాధనోత్సవాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో గత మూడురోజులుగా టిటిడి దాససాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న కన్నడ సంగీత పితామహుడు పురందరదాసు ఆరాధన మహోత్సవాలు గురువారం ఆస్థాన మండపంలో ఘనంగా ముగిశాయి. దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు మాట్లాడుతూ మానవ జీవన విధానంలో ఎదురయ్యే సమస్యలకు పూర్వజన్మ కర్మ ఫలమే కారణమన్నారు. దీని నుండి బయట పడటానికి మహాత్ములను సందర్శించి వారి మార్గదర్శకంలో భగవంతుడిని సేవించడం ద్వారా మోక్షం పొందవచ్చని వివరించారు. అదేవిధంగా శ్రీ తన జీవితకాలంలో 4.75లక్షల సంకీర్తనలు రచించడం సాక్షాత్తు నారద స్వరూపులైన పురందరదాసుల వారికే సాధ్యమైందని తెలిపారు. పురందరదాసు కీర్తనలు యావత్తూ లోకోక్తులేనన్నారు. మానవాళికి పురందరదాసు జీవితసారమే ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.





# ఇద్దరు ముద్దాయిలకు ఐదేళ్ల జైలు

## రూ.6 లక్షలు చొప్పున జరిమానా

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టడంలో భాగంగా అరెస్టు చేసిన ఇద్దరు ముద్దాయిలకు ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, ఒకొక్కరికి 6 లక్షల రూపాయలు జరిమానా విధించింది. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు హెడ్ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ అమలులో భాగంగా ఆర్ఎస్ఏ ఎస్టీఎఫ్ ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో కోర్టులో విచారణ దశలో ఉన్న కేసులకు పగబ్బందీగా సాక్ష్యాధారాలు నిరూపించి ముద్దాయిలకు శిక్ష పడేలా చర్యలు తీసుకున్నారు. ఆర్ఎస్ఏ ఎస్టీఎఫ్ పీఎస్ క్రైం నెంబరు 09/2017 మేరకు నాగపట్ల బీటు పరిధిలోని ఎస్వీఎన్పీ చామల సెక్షన్ రేంజిలో పట్టుబడ్డ తమిళనాడుకు చెందిన కే.మణి, పీ.దొరస్వామి అనే ముద్దాయిలకు ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు తిరుపతి న్యాయమూర్తి నరసింహమూర్తి ఒకొక్కరికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.6లక్షలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాల మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలుకు అప్పగించడం జరిగింది. ముద్దాయిలకు శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఆంధ్రప్రదేశ్‌లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులో అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి రవాణా చేసే నేరస్తులకు ఇది ఒక హెచ్చరిక అని ఎస్పీ శ్రీనివాస్ పేర్కొన్నారు. దీంతో ఎర్రచందనం కోసం శేషాచలం అడవుల్లోకి చొరబడరాదన్నారు.

# ప్రతి ఇంటిలో ఒక మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలి

## పీడీ డీఆర్‌డీఏ టిఎన్.శోభన్ బాబు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్వయంసహాయక సంఘాలలోని ఔచ్ఛాహిక మహిళలకు ఎంటర్ ప్రిన్యూర్ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రతిఇంటికి ఒక మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేసి వారి ఉత్పత్తులను ప్రోత్సహించి వారికి ఆర్థిక చేయూత అందించడమని పీడీ డీఆర్‌డీఏ టిఎన్.శోభన్‌బాబు తెలియజేశారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలా రకాల రాయితీలతో కూడిన పథకాలను ఇవ్వడం జరిగింది. వాటిని సద్వినియోగం చేసుకొని వారి ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి మహిళ కంకణ బదులు కావాలని కోరారు. తిరుపతి డీఆర్‌డీఏ మీటింగ్ హాలు నందు కెనరా బ్యాంక్ వారి సౌజన్యంతో మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో వ్యాపార మెలకువలు, మహిళలు తయారు చేస్తున్న ఫుడ్ ప్రోడక్ట్, జూట్ బ్యాగులు తయారీ, నిల్వ పచ్చళ్ళు, అప్పడాల తయారీ, ఎంబ్రాయిడరీ వంటి వివిధ రకాల మహిళలు తయారు చేస్తున్న వాటిలో మెలుకువలు నేర్చుకుని వాటికి ప్యాకింగ్, బ్రాండింగ్ ఏర్పాటు చేసుకోవాలని ప్రొఫెసర్ ఎన్ గురునాథ నాయుడు తెలియజేశారు. కెఎన్.విజయ్ కుమార్ బిజినెస్ ఎక్స్పర్ట్ మాట్లాడుతూ ఒక వ్యాపారవేత్తగా తయారయ్యేందుకు మొదటి దశ నుంచి చివరి దశ వరకు హ్యాండ్ హోల్డింగ్ సపోర్ట్ అందజేస్తామని అందుకు సంబంధించిన వాటిని అందుపుచ్చుకోవాలని తెలిపారు. ఎంటర్ప్రైజ్ గ్రోత్ కాన్సెప్ట్‌పై వివిధ అంశాలను క్షుణ్ణంగా వివరించారు. పారిశ్రామికవేత్తలుగా శిక్షణ పొందిన వారు ఉద్యమి ఆధార్, ఎఫ్ఎస్-ఎస్ఐ లైసెన్సులు పొందిన వారికి ప్రభుత్వం గుర్తింపు ఇస్తుందన్నారు. కెనరాబ్యాంక్ రీజనల్ మేనేజర్ టి.నాగరాజు రావు మాట్లాడుతూ పీఎంఈజీపి పిఎం ఎఫ్ఎంఈ రుణాలు పొందుటకు ఒక కుటుంబానికి ఒకరే అర్హులన్నారు. కెనరా బ్యాంక్ అందించు ప్రోత్సాహక రుణాల ద్వారా యంత్ర సామాగ్రి అవసరమైనవి కొనుగోలు చేసుకుని ఆదాయాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఏపిడి ప్రభావతి మాట్లాడుతూ మహిళలు ఉత్పత్తి రంగంలో విరివిగా రాణించేందుకు అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం జీవనోపాదులు. టి.ధనంజయ రెడ్డి, ఆదినారాయణ, దూరవాసులు నాయుడు తిరుపతి నాగేశ్వరరావు, కెనరా బ్యాంక్ అధికారులు మహిళా పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.





జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



కార్వేటినగరం మేజర్‌న్యూస్: కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## పాడి రైతుల అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక ధర్మరాజు ఆలయం వద్ద పాడి ఆవులు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని డిప్యూటీ డైరెక్టర్ గోవిందయ్య మాట్లాడుతూ పశువులకు దూడలకు మేకలకు గొర్రెలకు నట్టల నివారణ మందు, పిడుదల నివారణ మందు వేయిస్తున్నామని అన్నారు పశు వులకు పిడుదల నివారణ మందులు మేకలకు నట్టల నివారణ మందు ఇవ్వడం జరిగింది అలాగే దూడల ఎదుగుదల పశువుల పాల దిగుబడిపై ప్రత్యేక వైద్యం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉచిత పశువైద్య శిబిరాన్ని. 55 పశువులకు గర్భకోశ సంబంధిత చికిత్స, 80 పశువులకు నట్టల నివారణ, 250 పశువులకు బుటాక్స్ పిచికారీ చేయడం అయినది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఇందిరమ్మ, పశు వైద్యులు రూప,. హేమకుమార్ మరియు పశు వైద్య సిబ్బంది పాడి రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఐ చేత క్యాలెండర్ ఆవిష్కరణ



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం సర్కిల్ కార్యాలయంలో సిఐగా పనిచేస్తున్న హనుమంతప్ప జనవరి 26వ తేదీన ఉత్తమ సిఐగా అవార్డు అందుకున్న శుభాకాంక్షలు తెలియజేసి, అనంతరం కార్వేటినగరం మండలంలో ఉన్న రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు డైరీ, క్యాలెండర్ ను బహుకరిస్తున్న జిల్లా కార్యవర్గం ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అరగొండ హేమచంద్రా రెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి యువరాజు, జిల్లా సెక్రెటరీ ఆటుకారు చంద్రశేఖర్, జిల్లా ఆర్గనై జింగ్ సెక్రెటరీ నాగేంద్ర రాజు, జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ షేక్ సర్దార్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి గురువారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్ర మం నిర్వహిస్తున్నారు. గురువారం 29 వవారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, ఐటి కోఆర్డి నేటర్ కావలి శివకుమార్, ఉపాధ్యక్షులు తేజ,పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, నంది కొట్కూరు జనసేన రాము, వెంకటరమణ యాదవ్,లక్ష్మణ్,వెంకటేష్, శీను, వెంకటేష్, సురేష్, చందు, మనీ, ముని చంద్ర, సాయి,షేక్ రఫీ, మురళి, ఓబుల శెట్టి, ఈశ్వరయ్య. వీర మహిళలు, కవిత, రాజ్యలక్ష్మి, లక్ష్మి శారద, గాయత్రి, బత్తేమ్మ, గోపిక, సుబ్బమ్మ,తదితరులు పాల్గొన్నారు. తొట్టంబేడు మండలం ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ కుమార్తె జన్మదినం సందర్భంగా డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమానికి 4 బియ్యం బస్తాలు ఇవ్వడం జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వినుత కోట అతనిని అభినందించి, కేక్ కట్ చేయించడం జరిగింది.

## తిరుపతి నగరంలోని పాఠశాలలను తనిఖీ చేసిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ లో విద్యార్థుల హాజరు నమోదును కమిషనర్ ఎన్.మౌర్య గురువారం తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల హాజరు నమోదు, కల్పిస్తున్న మౌలిక వసతుల గూర్చి ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు నమోదు పక్కాగా ఉండాలని, హాజరు కానీ వారికి హాజరు వేయొద్దని, వారు ఎందుకు రాలేదనే విషయాలు తెలుసుకుని అందరూ బడికి వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఎంతమంది యూనిఫారం, బ్యాగులు, పుస్తకాలు ఇచ్చారు, తదితర విషయాలు యు.డి.ఐ.ఎస్.సి. యాప్ లో నమోదు చేయాలని అన్నారు. విద్యా బోధన విధానాన్ని పరిశీలించి, విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. నగరంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యాప్ నందు వివరాలు నమోదు చేస్తున్నామని అన్నారు. కమిషనర్ వెంట విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు ఉన్నారు.





## ఘనంగా 77 వ మహాత్మా గాంధీ వర్ధంతి



**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** స్థానిక గాంధీ రోడ్డు లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయులు అధ్యక్షతన 77వ మహాత్మా గాంధీ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర నాయకులు అజయ్ కుమార్, బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ శ్రీహరి రావులు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వెయ్యి మంది పేద ప్రజలకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి సి రాయులు మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో 1000 మందికి అన్న ప్రసాద వితరణ చేసామని, గత 20 సంవత్సరముల ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో చాలామంది వలస కూలీలకు ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు అందుకుగాను తెలంగాణ గవర్నర్ ద్వారా అవార్డు కూడా పొందడం జరిగిందని చెప్పారు. నేటి యువత గాంధీ మార్గంలో ముందుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గాంధీభవన్లో 200 మంది పేద ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా బి.జె.పి. జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు మాట్లాడుతూ బ్రిటిష్ వారి నుండి భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన గొప్ప మహానుభావుడు మహాత్మా గాంధీ అని తెలియజేశారు. గాంధీ అనుసరించిన రెండు ఆయుధాలు సత్యం, అహింస మార్గాలను నేటి ప్రజలు అనుసరించి ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి.జె.పి. నాయకులు, ఎస్. జి.ఎస్ . వాకర్స్ అసోసియేషన్ నాయకులు గాది సుబ్రహ్మణ్యం రెడ్డి, బండి మధుసూదన్ రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, ఉమా, రావిళ్ళ మునిరత్నం నాయుడు, రమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యవేడులో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యాగ్రహం అహింస మార్గాన్ని గాంధీ మార్గమని జిల్లా ఆర్యవైశ్య కార్యదర్శి ఎ సి బాబు అన్నారు గురువారం నాడు గాంధీ వర్ధంతి సందర్భంగా సత్యవేడు మూడు రోడ్ల కూడలి వద్ద ఉన్నటువంటి గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు పూలమాలలు వేసి టెంకాయ కొట్టి ఆయన వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేసీబీసీ బాబు మాట్లాడుతూ గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. ఆర్యవైశ్యులకు గాంధీ మహాత్ముడు ఆదర్శప్రాయుడని అని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసినటువంటి సేవలను మరువలేమంటూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దోర్నాధుల శ్రీకాంత్ శెట్టి గ్రంధి గోపీనాథ్ శెట్టి నూనె రమేష్ శెట్టి నూనె బాలాజీ శెట్టి వెల్టూరు రాజా శక్తి వెల్తురు బాలాజీ శెట్టి సత్య శెట్టి వెల్చూరి నాగేశ్వరరావు మధుశెట్టి తదితరులు ఉన్నారు.

## ఘనంగా గాంధీజీ వర్ధంతి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి పునస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్ బత్తయ్య నాయుడు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గాంధీ చిత్రపటాని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ ఇర్ల.గోపి. బీసీ సెల్ వెంకట ముని. శెట్టిపల్లె శివ. ఎస్ నాగూర్ అయ్యా. రమణయ్య. గంగరాజు. జ్యోతి. వెంకటేష్. వీరాస్వామి. చెం చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపంజాణిలో మహాత్మాగాంధీ వర్ధంతి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, ఎంపీడీవో బాలాజీ, పంచాయతీ విస్తరణ అధికారి శారద, ఉపాధి హామీ ఎపిఓ మురుగేషన్, విద్యాశాఖ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టు రహిత సమాజాన్ని నిర్మిద్దాం

– వైద్యాధికారి డాక్టర్ నందిని



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దా మని వ్యాధి పట్ల ప్రజలు కలిగి ఉండాలని రాయలపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ నందిని అన్నారు. గురువారం ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవం సందర్భంగా చల్లా వారిపల్లి గ్రామంలో 104 సిబ్బంది గ్రామ ప్రజలకు కుష్టు వ్యాధి పట్ల అవగాహన కల్పించారు.అనంతరం రాయలపేట జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు కుష్టు వ్యాధి గురించి వివరించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నందిని మాట్లాడుతూ కుష్టు వ్యాధికి సంబంధించిన కళంకం గురించి సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడం,కుష్టు వ్యాధి ఒక రకమైన బ్యాక్టీరియా వల్ల వస్తుందని,సులభంగా చికిత్స చేయవచ్చని ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలల్లో అవగాహనను వ్యాప్తి చేయడం, కుష్టు వ్యాధి పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగించడం, ఈ వ్యాధిని ముందస్తుగా గుర్తించి చికిత్స చేయడం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియపరవి కుష్టు రహిత ప్రపంచాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాయలపేట ప్రభుత్వ వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హరిజనవాడకు శ్మశానానికి దారి లేక పంట పొలాల్లో దహన సంస్కారాలు



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్ :** మండ లంలోని జింగల్ పాలెం గ్రామ హరిజన వాడలో వెంకటేష్ (34) రాత్రి జెసిబి ఢీకొన డంతో అక్కడికక్కడే మరణించాడు. అయితే అతని దహనం క్రియల కోసం శవాన్ని స్మశానం ఉన్న ఆక్రమాలకు గురికావడంతో పంట పొలాల్లో మూసుకెళ్తూ ఉన్న స్థలంలో దహన క్రియలు చేశారు. ఈ సందర్భంగా జింగిల్ పాలెం గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు స్పందించి స్మశానం దారి కల్పించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

## గాంధీజీ జీవితం యావత్ ప్రపంచానికి స్ఫూర్తిదాయకం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వకర్త తలపా దామోదర్ రెడ్డి సూచనల మేరకు జాతి పిత మహాత్మాగాంధీ వర్ధంతిని గురువారం కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్.కరీముల్లా మహాత్మాగాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మునికి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీజీ జీవితం యావత్ ప్రపంచానికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి సమస్య శాంతి, అహింసతో పరిష్కరించబడాలనే మహాత్ముని ఆకాంక్ష ఎందరికో మార్గదర్శకమన్నారు. మనదేశ స్వాతంత్ర్య సముపార్జనలో మహాత్ముని కృషి అనిర్వచనీయమన్నారు. నిజాయితీతో కూడిన ఆయన పోరాట పటిమ ఎందరిలోనో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిందన్నారు. మహాత్ముని అడుగు జాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవతి, షేక్ అన్సర్, షేక్ జూమ్లేష, షేక్ అస్లం భాష, షేక్ షా హుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.



# వసతి గృహాల మరమ్మతులకు ప్రతిపాదనలు వారం లోపు పంపండి

**- వసతి గృహాలు, గురుకుల పాఠశాలల మరమ్మత్తు పనులు నాణ్యతగా చేపట్టాలి... లోపాలు ఉంటే చర్యలు తప్పవు**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వసతి గృహాల్లో పిల్లలను బాధ్యతగా తమ సొంత పిల్లలను చూసుకునే విధంగా చూసుకోవాలని, అలాగే వసతి గృహాల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాల ప్రతిపాదనలు వారం లోపు పంపాలని, శాఖాపరమైన నిధులకు అదనంగా అవసరమైన నిధులను సిఎస్ఆర్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, ఎంపీ లాడ్స్ తదితర వాటిని వినియోగిస్తున్నామని, అవసరమైన మరమ్మత్తులు మాత్రమే చేపట్టాలని, నాణ్యతలో రాజీ లేదని,బాధ్యతగా చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు సంబంధించి సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో, అలాగే మహాత్మా జ్యోతీ రావు పూలే, డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల సమన్వయ కర్తలతో, ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో కనీస అవసరమైన మరమ్మత్తులను త్వరితగతిన సంబంధిత శాఖ అధిపతులు గుర్తించి వాటికి అవసరమైన నిధులకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలనీ అందులో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల, గురుకుల పాఠశాలలకు నిధులు మంజూరు చేసిన వాటిని వినియోగిస్తూ ఇంకనూ అవసరమైన నిధులకు సంబంధించిన



ప్రతిపాదనలను వారంలోపు సిద్ధం చేసి పంపాలని ఆదేశించారు. శాఖాపరమైన నిధులకు అదనంగా అవసరమైన నిధులను పలు మార్గాల ద్వారా సిఎస్ఆర్, ఎంపీ లాడ్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ( డిఎంఎఫ్) సమీకరించి మరమ్మత్తులు చేపడుతున్నామని, మన జిల్లాలో 55 సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల మరమ్మత్తులకు, 7 మహాత్మా జ్యోతీ రావు పూలే గురుకుల పాఠశాలల్లో,10 డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో, గిరిజన సంక్షేమం శాఖ వారి పరిధిలోని 23 వసతి గృహాల్లోని, అలాగే బీసీ సంక్షేమ వసతి గృహాల్లో అవసరమైన మరమ్మత్తులు మరుగుదొడ్లు రిపేరీ, రన్నింగ్ వాటర్ ఉండేలా ఏర్పాటు, ప్రతి కొళాయికి ట్యాప్ ఉండేలా, ట్యూబ్ లైట్లు ఏర్పాటు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్ఈడి బల్బుల ఏర్పాటు, కిటికీలకు దోమల మెష్, అన్ని గదులకు తలుపులు, గదులలో లీకేజ్ లేకుండా మరమ్మత్తులు, ఫ్లోరింగ్ మరమ్మత్తులు, ఆర్వో త్రాగు నీటి ప్లాంట్ వంటి ఏర్పాటుకు అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు వారం లోపు ఫిబ్రవరి 5 తేది నాటికి పంపాలని సూచించారు. మరమ్మత్తు పనులని నాణ్యతగా ఎలాంటి లోపాలు లేకుండా చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాసిరకం పనులను ఒప్పుకునేది లేదని తప్పకుండా సంబంధిత అధికారులు, ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ పై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. వసతి గృహాలలో పిల్లలను తమ సొంత పిల్లలుగా భావించి పిల్లల వసతి గృహాల, గురుకుల పాఠశాలలమరమ్మత్తులకు నిధులను వినియోగించాలని ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ మరమ్మతుల కొరకు ఇంజినీరింగ్ అధికారులు నిధులను సకాలంలో సద్వినియోగం చేసి పనులు నాణ్యతగా చేపట్టాలని సూచించారు. వసతి గృహాల మరమ్మత్తు పనులను కొంత ఆలస్యమైనా సరే, కానీ తప్పకుండా నాణ్యతగా పనులు ఉండాలని ఏదైనా పొరపాట్లు చేస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. సదరు మరమ్మత్తు పనులను పురోగతిని, నాణ్యతను ఉన్నతాధికారులు తనిఖీ చేస్తారని ఏదైనా లోపాలు గుర్తిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీ ఈడబ్ల్యుఐడీసీ బాల సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి చంద్రశేఖర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సూర్యనారాయణ, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త రేష్మ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త గీత, సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి నగరంలోని అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలిగేలా చూడండి

**- కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి నగరంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధి 50 వ వార్డులోని భూపాల్ హౌసింగ్ కాలని, తిమ్మినాయుడు పాలెం, అరుంధతివాడ, గరుడాద్రి నగర్, శ్రీనివాస నగర్ తదితర ప్రాంతాల్లో గురువారం ఉదయం కార్పొరేటర్ అనిల్ కుమార్, ఇంజినీరింగ్, ఆరోగ్య శాఖ, ప్లానింగ్ అధికారులు, సిబ్బందితో కలసి పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక లో వచ్చిన వినతులను పరిశీలించారు. వర్షాల సమయంలో కొండపైన పడే నీరు మా వీధుల్లోకి రావడంతో ఇబ్బంది పడుతున్నామని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సి.సి.రోడ్లు, మురుగునీటి కాలువలు నిర్మించాలని, త్రాగునీరు సకాలంలో పంపిణీ చేయాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాల వలన కాలనీ లోనికి వచ్చే నీటిని మళ్లించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. త్రాగునీరు పంపిణీ చేసే సమయాన్ని ప్రజలకు తెలియ చేయాలని అన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని, ప్రతి రోజు నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. మురుగునీటి కాలువల్లో చెత్త తొలగించి, ప్రతి రోజు చెత్త సేకరణ చేయాలని హెల్త్ సిబ్బందిని ఆదేశించారు. అవసరమైన చోట సి.సి.రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. పన్నులు సకాలంలో వసూలు చేయాలని, ఖాళీ ప్రాంతాలకు పన్నులు వేయాలని అన్నారు. రోడ్లలో ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. వెంకట ప్రసాద్, ఎలక్ట్రికల్ డి.ఈ. శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.



## ఫిబ్రవరి 1 న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయాలి

**- జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు ఫిబ్రవరి 1 వ తారీఖున పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 6.00 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశిస్తూ డిఎల్డిఓలను, ఎంపీడీవోలను, మున్సిపల్ కమిషనర్లను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్



డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు. గురువారం ఉదయం పి.డి, డి ఆర్ డి ఏ- వెలుగు, లీడ్ బ్యాంకు మేనేజరు,ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ తదితరులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచిస్తూ ఫిబ్రవరి 1 వ తారీఖు శనివారం పంపిణీ చేయవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ మొత్తాన్ని 31.01.2025 శుక్రవారం సంబంధిత అధికారులు డ్రా చేసి సేఫ్ కస్టడీ లో ఉంచుకొని, ఫిబ్రవరి, 1 వ తారీఖున ఉదయం 6 గంటల నుంచి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఫిబ్రవరి 1 వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్లు ఏదైనా కారణం చేత తీసుకోని లబ్ధిదారులకు 03.02.2025 తేదీన వారి ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఫిబ్రవరి నెలకు సంబంధించిన 2,63,191 మంది ఫించన్ దారులకు సుమారు 112.19 కోట్ల రూపాయలు పంపిణీ చేయనున్నామని, శనివారం అదే రోజు 100 శాతం ఫించన్లు పంపిణీ చేయాలని, దానికి అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిబ్రవరి 1 వ తేదీన పెన్షన్ ఇస్తున్న విషయం ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది ఉదయం వారి గ్రామానికి 5.30 కి చేరుకుని తప్పకుండా ఆరోజు ఉదయం 6 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి పెన్షన్ పంపిణి చేయు అధికారి పెన్షన్ దారులతో గౌరవ ప్రదంగా వ్యవహరించాలని, అవినీతికి పాల్పడరాదని మరియు ఇంటి వద్దనే ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేయవలెనని తెలియజేశారు. ఎవరైనా దీనిని అతిక్రమించినచో క్రమ శిక్షణా చర్యలు తీసుకోబడునని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. అలాగే గత నెలలలో ఏదేని కారణంతో ఫించన్ తీసుకోని వారికి ఈ నెల పించన్ మొత్తంతో కలిపి పంపిణీ చేయాలని అన్నారు. కావున ఈ సమాచారం అందరికి తెలియచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను, మునిసిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఫించన్ దారులకు అందరికీ %×ఎ=ూ% విధానం పై వ్యక్తిగతంగా తెలియచేయాలని అన్నారు.

## శ్రీ కోదండరామాలయంలో విశేష ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని శ్రీ కోదండ రామాలయంలో ఫిబ్రవరి నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. ఫిబ్రవరి 1, 8, 15, 22వ తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీసీతారామ లక్ష్మణుల మూలవర్ల అభిషేకం నిర్వహిస్తారు. భక్తులు రూ.20 చెల్లించి మూలవర్ల అభిషేకంలో పాల్గొనవచ్చు. సాయంత్రం 5.30 గంటలకు స్వామి, అమ్మవారిని తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు, అనంతరం రాత్రి 7 గంటలకు ఆలయంలో ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 10న పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకుస్వామి, అమ్మవారిని తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల గుండా శ్రీ రామచంద్ర పుష్కరిణి వద్దకు ఊరేగింపుగా తీసుకెళతారు. సాయంత్రం 6.30 గంటలకు ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. రూ.500 చెల్లించి గృహస్తులు(ఇద్దరు) పాల్గొనవచ్చు. ఫిబ్రవరి 13న పౌర్ణమి సందర్భంగా శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామివారికి కూపుచంద్రపేట ఉత్సవం వైభవంగా జరుగనుంది. ఫిబ్రవరి 28న అమావాస్య సందర్భంగా ఉదయం 8 గంటలకు సహస్ర కలశాబిషేకం జరుగనుంది. రూ.500/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) ఉంది పాల్గొనవచ్చు. రాత్రి 7.00 గంటలకు హనుమంత వాహనసేవ జరుగనుంది.

## మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వాకాడు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ సందీప్ కాల్ టు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.



### మండల పరిషత్ కార్యాలయంలో

వాకాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అన్నపూర్ణరావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం గాంధీజీ చిత్రపటనానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల టిడిపి కన్వీనర్ మధుసూదన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు, మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలో, పాఠశాలలోని, గాంధీజీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో అన్నపూర్ణ రావు మాట్లాడుతూ భారతీయ పితామహుడు గాంధీజీ 1948 సంవత్సరంలో మరణించిన ఆయన మన మధ్య లేకున్నా ప్రతి భారతీయుడు గుండెల్లో స్థిర స్థాయిగా ఉంటారని గాంధీజీ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు.



## పేదలకు ఇళ్ల స్థలాలు దక్కే వరకు పోరాటం

### జిల్లా కార్యవర్గ సభ్యులు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** పేదలకు ఇళ్ల స్థలాలు దక్కే వరకు సీపీఐ పోరాటం సాగిస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గూడూరు నియోజక వర్గ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సీపీఐ సీనియర్ నాయకులు కన్నా సుబ్రమణ్యం అధ్యక్షతన జరిగింది. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు పట్టణంలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలనీ పిలుపునిచ్చారు. ఎన్డిఏ కూటమి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కార్యదర్శి జి శశి కుమార్, పట్టణ కార్యదర్శి ఎస్.కె కాలేషా సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏఐటీయుసి నియోజకవర్గ అధ్యక్ష , కార్యదర్శులు ఎంబేటి చంద్రయ్య, నారాయణ, బి. కె.ఎం.యు నియోజక వర్గ కార్యదర్శి శ్రీనివాస మూర్తి, సీపీఐ నాయకులు సీతా భాస్కర్ రావు, వెంకటయ్య , తులసీ, శేషయ్య, చెంగమ్మ, సిద్దమ్మ, రమణమ్మ, ,తదితరులు పాల్గొన్నారు.




## మహాత్మా గాంధీకి సీపీఎం నాయకుల నివాళులు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరులోని పెద్ద బజార్ వీధిలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి 77వ వర్ధంతి సందర్భంగా గూడూరులోని సి.పి.ఎం పార్టీ నాయకులు గురువారం పూలమాలవేసి వారి సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ ప్రపంచానికి అహింసా సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించి, దేశ స్వాతంత్ర సంగ్రామంలో యావత్ దేశ ప్రజలను ఏకతాటిపై నడిపిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని నాడు స్వాతంత్రం కోసం, మతసామరస్యం కోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సి.పి.ఎం పార్టీ శాఖ కార్యదర్శి జోగి. శివకుమార్, నాయకులు పామంజి మణి, బి.వి.రమణయ్య, అడపాల ప్రసాద్, చంద్రయ్య, మదన్ పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో క్యూలైన్ పరిశీలించిన ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి దేవస్థానం మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు దేవస్థానం ఏర్పాటు చేసిన క్యూలైన్లను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గురువారం పరిశీలించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని భక్తులకు శీఘ్ర దర్శనం అయ్యే విధంగా ఆలయ అధికారులు మహాశివరాత్రి కార్యక్రమాలుకు సంసిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో నేడు శ్రీకాళహస్తి దేవస్థానంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని క్యూలైన్లను దేవస్థానం అధికారులు ఏర్పాటు చేయగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి క్యూ లైన్లను దేవస్థానం అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి క్యూలైన్ పరిశీలిస్తూ ఉండాలని భక్తులకు నీరు, మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్లు వంటివి క్యూ లైన్‌లో అందించే విధంగా కార్యాచరణ చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.





## జాతీయ కుష్టు నిర్మూలన దినోత్సవం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో బొమ్మసముద్రం వైద్యశాలలో డాక్టర్ రష్మిత ఆధ్వర్యంలో కుష్టు రోగుల నిర్మూలన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ రశ్మిత మాట్లాడుతూ ఎవరికైనా చర్మంపై స్పష్టలేని మచ్చలు ఉన్న చెవలమీద ముఖం మీద కనితల మీద కాళ్లు చేతలపై స్పర్శ తగ్గిన, కను రెప్పల, కనుబొమ్మల వెంట్రుకలు, రాలిన కుష్టు వ్యాధి లక్షణాలని డాక్టర్ రష్మిత తెలిపారు. ఇలాంటి లక్షణాలు ఉన్న వారిని గమనించి ప్రభుత్వ వైద్య శాలలో పరీక్షలు చేయించుకొని వ్యాధి నివారణ మందులు అందుబాటులో ఉండాలని డాక్టర్రష్మిత తెలిపారు. ఈ వ్యాధిగ్రస్తులపై ఎటువంటి వివక్ష చూపకుండా వారికి తగిన చికిత్స అందిస్తే కుష్టు వ్యాధి పూర్తిగా నయం చేయవచ్చని డాక్టర్ రస్మిత తెలిపారు ప్రభుత్వ వైద్యంతో అంగవైకల్యాన్ని నివారించవచ్చని ఆమె తెలియపరిచారు. అదేవిధంగా ఈరోజు మహాత్మా గాంధీ శ్రద్ధాంజలి సందర్భంగా కుష్టు నిర్మూలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యంలా, కుష్టు పూర్తిగానిర్మూలన దేశంగా తీర్చిదిద్దాలని ఆమె కోరారు. ప్రతి ఒక్కరూ గ్రామ పరిధిలో ఉచిత వైద్యం ద్వారా పరీక్షలు నిర్వహించుకోవాలని డాక్టర్ రశ్మిత తెలిపారు. తమ వైద్య బృందం ద్వారా మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పౌష్టికాహారము తీసుకోవాలని గర్భిణీలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత, ప్రియాంక, వనజ, కలయవాణి, కోకిల, 104 సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:**

మండలం ప్రాథమిక అరోగ్య కేంద్రంలో డాక్టర్. దినేష్ కుమార్ నాయక్, డాక్టర్.వినయ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి, జాతీయ లెప్రసీ దినోత్సవంను పురస్కరించుకొని రొంపిచెర్ల గ్రామపంచాయతీలో వైద్య సిబ్బందితో కలసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఆశ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తల ద్వారా ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరికి స్పర్శలేని మచ్చలు ఏమైనా వున్నాయా అని సర్వే చేసి వివరాలు సేకరించడం జరిగింది. కుష్టు వ్యాది మైక్రో బాక్టీరియమ్ లెప్రే అనే సూక్ష్మ క్రిమి వలన కలుగుతుందన్నారు. ఇది కూడా వొకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ వ్యాధికి చికిత్స పూర్తిగా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధికి మందులు ప్రాథమిక అరోగ్య కేంద్రంలో దొరుకుతాయని తెలియజేశారు. ఈ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సిహెచ్ఓ కాంతమ్మ, పంకజ, ఆరోగ్యకర్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## చంద్రబాబుది అసత్య హామీలు : వైకాపా నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుది అసత్య హామీలు, అపద్దాల పునాదులని చిట్టెమ్మ ఆరోపించారు. గురువారం చిత్తూరు నగరంలోని స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైకాపా సీనియర్ నాయకులు డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, గాయత్రీదేవి, జ్ఞానజగశేష్, రాసానపల్లి ప్రకాష్, మధు రాయల్, త్యాగరాజులు , సూర్య ప్రతాప్, మధు బాబు మాట్లాడుతున్న ప్రభుత్వాన్ని ఏర్పరిచిన ఆరు నెలలకే సూపర్ సిక్స్ హామీలపై చేతులెత్తేసి రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం నెలకో డైవర్షన్ పాలిటిక్స్‌తో కాలం నెట్టుకొస్తోందని, గత ప్రభుత్వం బడుగు బలహీన, ముస్లిం, మైనార్టీ వర్గాలు, మహిళల కోసం అమలు చేసిన పథకాలను నిర్వీర్యం చేయడమే కాకుండా చంద్రబాబు ఆర్భాటంగా గుప్పించిన సూపర్ సిక్స్ పథకాలకు కూడా పంగనామాలు పెట్టారని ఎద్దేవా చేశారు. సంపద సృష్టిస్తానని ప్రగల్భాలు పలికే చంద్రబాబు ఆల్ ఫ్రీ బాబు గా సుప్రసిద్ధుడని, ఇచ్చిన హామీలపై మాట మార్చటం మడమ తిప్పడం ఆయనకు పరిపాటే అని వైసీపీ నాయకులు అన్నారు. ఇదే విధంగా రాష్ట్ర ప్రజలకిచ్చిన హామీలపై కూటమి ప్రభుత్వం వైఖరి కొనసాగితే తమ అధినేత జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసిపి శ్రేణులు క్షేత్రస్థాయిలో పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బాబు నాయుడు, రజనీకాంత్, ఉన్ని కృష్ణన్, నారాయణ, లక్ష్మణ స్వామి , చల్ల ముత్తు, సుగుణ శేఖర్ రెడ్డి, దేవరాజులు మేస్త్రీ, రాజేష్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

